
సినీ సెన్‌కౌంటర్
అక్టోబర్ -2011
వెల - 15/-
దసరా సింహాసనం కోసం
కొట్టుకుంటున్న స్టార్ హీరోలు
(ప్రిన్స్‌స్టార్... యంగ్ స్టార్‌ల కోల్డ్‌వార్)
చిరంజీవికి
మొగుడు
బాలకృష్ణేనా?

సినీ ఎన్‌కౌంటర్

ఫోటో స్టోరీ

# రతినిర్వేదం







మోడరన్ రతీమన్మధుల శృంగార లీలల సినిమా ఇది. ఇటీవల విడుదలై అన్నిభాషల్లోను క్రేజ్ సంపాదించుకున్న సినిమా నేపథ్యం ఇది.



# సినీ ఎన్ కౌంటర్

సంపుటి : 1, సంచిక : 8 వెరైటీ సినీ విశేష మాసపత్రిక అక్టోబర్ 2011, రూ. 15/-

ఎడిటర్ & పబ్లిషర్ : జి. అన్వేష్

కార్యాలయము:
న్యూ శాంతిశ్రీ పబ్లికేషన్స్, 31-12-18/2, అన్నేరామకోటేశ్వరరావు వీధి, మాచవరం, విజయవాడ-520 004

పబ్లికేషన్స్‌కు సంబంధించిన ఎటువంటి లావాదేవీలైనా స్థానిక కోర్టులోనే పరిష్కరించుకొనబడును

Printed, Published & Owned by G. Anvesh, # 31-12-18/2, Anne Ramakoteswara Rao St., Machavaram, Vijayawada - 5200 004. Printed at Padmalaya Art Printers, Vijayawada - 2.




# దసరా సింహాసనం కోసం కొట్టుకుంటున్న స్టార్ హీరోలు

మహేష్ తన తాజా చిత్రంతో దూకుడుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే మరో ప్రక్క మహేష్‌కి పోటీగా అన్నట్లు ఎన్టీఆర్ కూడా ఊసరవల్లితో జెట్ స్పీడ్‌లో ఉన్నాడు. దాంతో తనతో పోటికి కావాలనే దిగుతున్నట్లుగా మహేష్ భావిస్తున్నాడట. ఖలేజా చిత్రం సమయంలోనూ బృందావనం విడుదల చేసి తన కలెక్షన్స్ కు గండి కొట్టి టాక్ తెచ్చుకున్నాడని, ఇప్పుడు మళ్ళీ తనతో కాంపిటేషన్‌కి దిగుతున్నాడని భావిస్తున్నాడట. ఎన్టీఆర్ సినీ కెరీర్‌లోనే తనకంటూ లవర్‌బాయ్ ఇమేజ్‌ను సంపాదించిపెట్టిన చిత్రం బృందావనం. ఎప్పుడూ కత్తులు పట్టుకుని, పెద్ద పెద్ద డైలాగులు చెప్పే ఎన్టీఆర్, బృందావనం చిత్రంలో చాలా సాఫ్ట్‌గా కనిపించి అదరగొట్టేశాడు. ఇప్పుడు ఊసరవెల్లి స్టిల్స్ చూస్తే, దర్శకుడు సురేందర్ రెడ్డి బృందావనం చిత్రాన్ని ఎలాగైనా అధిగమించాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్టుగా అనిపిస్తుంది. ఆ చిత్రంలో ఎన్టీఆర్ బ్యాగ్ పట్టుకుని వచ్చి బృందావనం చేస్తే ఈ సినిమాలో ఎన్టీఆర్ బ్యాగ్‌తో ఊసరవెల్లిలా వచ్చి అందరిని అదరగొట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు అనిపిస్తుంది కదూ... మరి ఈ చిత్రంపైనే ఆశలు పెట్టుకున్న ఈ హీరో, దర్శకుడికి ఎలాంటి ఫలితం ఉండబోతుందో త్వరలోనే తెలియనుంది. ప్రస్తుతం ఎన్టీఆర్ పూర్తిగా ఊసరవెల్లి సినిమాపైనే దృష్టి పెట్టి ఉన్నాడు. పరిస్థితులకి తగ్గట్లు రంగులు మార్చుకుంటూ తన లక్ష్యాన్ని సక్రమ మార్గంలో హీరో ఎలా చేరుకున్నాడనేది 'ఊసరవెల్లి'లోని ప్రధానాంశం. ఎవరూ ఊహించని మలుపులతో నడిచే పటిష్టమైన కథ. ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించే స్క్రీన్‌ప్లే ప్రధానాకర్షణలు అంటున్నారు. అందుకోసం బోయపాటి శ్రీనుతో చేస్తున్న చురకత్తి చిత్రాన్ని సైతం ప్రక్కన పెట్టి మరీ ఊసరవెల్లి షూటింగ్‌లో పాల్గొన్నాడు. దాంతో మహేష్‌కు తన దూకుడు చిత్రాన్ని అంతకు ముందే అంటే సెప్టెంబర్ 23న తప్పక విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే కూల్‌గా షూటింగ్‌లు చేసుకుంటూ వెళ్ళే మహేష్‌కు ఇలా కంటిన్యూగా షూటింగ్‌లు చేయటం ఇష్టం లేకపోయినా ఎన్టీఆర్ పోటీతో తప్పని సరిగా కష్టపడాల్సి వచ్చింది మహేష్‌కు. మరో ప్రక్క ప్రిన్స్ అభిమానులు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ తమ సినిమా సూపర్ హిట్ కొట్టాల్సిందే అని మహేష్‌ని కలిసి చెప్పారట ఇద్దరు హీరోలవీ క్రేజీ ప్రాజెక్టులే కావటంతో గ్యారెంటీగా ఒక్కదానికే పూర్తి గెలుపు వచ్చే అవకాశం ఉంటుందని మహేష్ భావిస్తున్నాడు. వరస పరాజయాలతో దూసుకు పోతున్న తాను ఎట్టి పరిస్థితుల్లోనూ కామిడీతో చేస్తున్న ఈ యాక్షన్ 'దూకుడు'పై చాలా నమ్మకాలు పెట్టుకున్నాడు. అందుకేనేమో ఎన్నడూ లేని విధంగా తన సినిమా అద్భుతంగా వుందంటూ ట్విట్టర్‌లో రాస్తూ అభిమానుల్ని ఎంకరేజ్ చేసే ప్రయత్నం చేశాడు. అయితే ఎన్టీఆర్ మాత్రం అస్సలు ఎక్కడా ఊసరవెల్లి సినిమా గురించి మాట్లాడకుండా ఎలాంటి హైప్ క్రియేట్ చెయ్యకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు... మరి ఈ ఇద్దరి స్టార్ హీరోలలో ఎవరికి దసరా సింహాసనం దక్కుతుందో చూద్దాం...!



## ఎన్టీఆర్ Vs మహేష్

**ప్రిన్స్ స్టార్ యంగ్‌స్టార్‌ల కోల్డ్‌వార్**



గత అయిదేళ్లలో మహేష్‌బాబు ఒక్క హిట్ కూడా ఇవ్వలేదు. పోకిరి ఘన విజయం తర్వాత అతను నటించిన మూడు చిత్రాలు ఫ్లాపయ్యాయి. ఈ టైమ్‌లో జూనియర్ ఎన్టీఆర్‌వి ఆరు సినిమాలు విడుదల కాగా, వాటిలో యమదొంగ, బృందావనం హిట్టయ్యాయి. అదుర్స్ ఎబౌ యావరేజ్, రాఖీ యావరేజ్‌గా ఆడాయి. కంత్రి ఫ్లాప్ కాగా, శక్తి డిజాస్టర్‌గా మిగిలింది. అయితే సక్సెస్ పరంగా మహేష్‌బాబు కంటే ఈ పీరియడ్‌లో ఎన్టీఆరే పైన ఉన్నాడు. అయినా కానీ ఇప్పటికీ క్రేజ్ పరంగా, సినిమాల క్వాలిటీ పరంగా మహేష్ కంటే వెనుకబడే ఉన్నాడు. అయిదేళ్లుగా హిట్ లేకపోయినా కానీ మహేష్ దూకుడుకి ఉన్న క్రేజ్, కన్సిస్టెన్సీ చూపిస్తున్నా ఆ క్రేజ్ ఎన్టీఆర్ ఊసరవెల్లికి లేదు. ఇందుకు ప్రధాన కారణం ఇంతవరకు పోకిరిని కొట్టే హిట్ ఎన్టీఆర్ ఇవ్వలేక పోవడమే కావచ్చు. కానీ అసలు కారణం మాత్రం ఎన్టీఆర్ జస్ట్ మాస్ హీరోగా మిగిలిపోవడం, మహేష్‌కి యూనివర్సల్ హీరోగా యాక్సెప్టెన్సీ ఉండడం అని చెప్పక తప్పదు. ఎన్టీఆర్ ఎంత ట్రై చేసినా కానీ ఇంకా ఫ్యామిలీస్, యూత్‌ని ఆకట్టుకోలేకపోతున్నాడు. కానీ మహేష్‌కి మాస్ ఫాలోయింగ్ తక్కువే అయినా మిగిలిన వర్గాల్లో మాత్రం తిరుగులేని హీరో! ఇలాంటి దశలో ఈ ఇద్దరూ ఒకేసారి దసరా బరిలో నిలవడం సహజంగానే ఆసక్తిని రేకిత్తిస్తోంది.

# మహేష్ ఒప్పుకుంటే నేను రెడీ...



**మహేష్‌బాబుతో** సినిమా చేయాలని చాలా కాలంగా ఉత్సాహం చూపిస్తున్న గౌతమ్ మీనన్ ఇంతవరకు మహేష్‌ని మెప్పించే కథ చెప్పలేకపోయాడు. గౌతమ్ తనకి చాలాసార్లు కథ చెప్పడానికి వచ్చాడని, అయితే ప్రతిసారి ప్రథమార్థం మాత్రం చెప్పి ద్వితీయార్థం చెప్పకుండా వెళ్ళిపోతుంటాడని మహేష్ ఓసారి చెప్పాడు. మరోసారి కలిసినపుడు ముందు చెప్పిన కథని కొనసాగించకుండా, కొత్త కథ చెప్తుంటాడని, అందుకే గౌతమ్‌తో సినిమా చేయలేకపోతున్నానని మహేష్ నిక్కచ్చిగా చెప్పేశాడు. అయితే ఇప్పటికీ గౌతమ్‌తో పని చేయడానికి సిద్ధంగానే ఉన్న మహేష్ కోసం గౌతమ్ ఈసారి పక్కా స్క్రిప్ట్ రెడీ చేసి పెట్టుకున్నాడట. యోహాన్: అధ్యాయం ఒండ్రు అనే టైటిల్‌తో విజయ్ హీరోగా తమిళంలో గౌతమ్ తీయబోతున్న సినిమా అన్నీ కుదిరితే తెలుగులో మహేష్‌తో తీస్తాడట. గౌతమ్‌తో వర్క్ చేయాలని విజయ్ కూడా చాలా కాలంగా ఎదురుచూస్తున్నాడు. అయితే అతడిని మెప్పించే కథచెప్పడానికి గౌతమ్‌కి ఇన్నేళ్లు పట్టింది. ఇదే కథతో మహేష్‌ని కూడా పడగొట్టి ఒకేసారి అటు తమిళం, ఇటు తెలుగులో ఈ చిత్రాన్ని తెరకెక్కించాలని గౌతమ్ ప్లాన్ చేసుకుంటున్నాడు. పూరి జగన్నాథ్‌తో బిజినెస్ మ్యాన్ పూర్తి చేశాక తన తదుపరి చిత్రం గురించి నిర్ణయం తీసుకోనున్న మహేష్‌కి గౌతమ్ కథ నచ్చితే ఈచిత్రం వచ్చే ఏడాదిలో మొదలయ్యే అవకాశాలున్నాయి. ఈలోపు గౌతమ్ మీనన్ ఎందరు హీరోలతో కమిట్ అవుతాడో వాళ్ళెలా ఇతన్ని ఆడుకుంటారో..



# హిట్టూ ఫట్టూ చేతుల్లోలేని తెలుగమ్మాయిలు

**'సుబ్రమణియపురం'** సినిమాతో కలర్స్ స్వాతి సౌత్‌లో బాగా పాపులర్ అయిపోయింది. తెలుగులో హీరోయిన్‌గా కలర్స్ స్వాతి ఇప్పుడు ఓ మోస్తరుగా వెలిగిపోతోందంటే, అదంతా అరవ 'సుబ్రమణియపురం' పుణ్యమే. అదే సెంటిమెంట్ తమకూ వర్కవుట్ అవుతుందని తెలుగమ్మాయిలు చాలామందే ట్రై చేసినా, ఆ కోవలో ఎవరికీ సక్సెస్ దొరకడం లేదు. అరవంలో ఈ మధ్యకాలంలో ట్రైచేసిన తెలుగమ్మాయిల్లో వేద, సుహాసిని తదితరులతో పాటు 'వాడు-వీడు' సినిమాలో నటించిన మధుషాలిని, 'సెగ' సినిమాలో నటించిన బిందుమాధవి సక్సెస్ సొంతం చేసుకోలేకపోయారు. 'వాడు-వీడు' సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకున్నా మధుషాలినికి ఆశించిన ఫాలోయింగ్ దక్కలేదు అటు కోలీవుడ్‌లోగానీ.. ఇటు టాలీవుడ్‌లోగానీ. ఇక బిందుమాధవి విషయానికొస్తే, 'సెగ' సినిమాలో ఆమె ఎంత హాట్‌గా కన్పించినా, ఆమె పరిస్థితీ పెద్దగా మెరుగుపడలేదు 'సెగ' సినిమా పుణ్యమా అని. హిట్టూ.. ఫట్టూ.. మన చేతుల్లో లేవు.. మంచి సినిమా చేశామన్న తృప్తి మిగిలిందంటూ ప్రస్తుతానికి ఈ ఇద్దరు తెలుగమ్మాయిలూ తమను తాము సముదాయించుకుంటున్నారు. అదీ సంగతి.



# రెండున్నరేళ్లుగా సినిమా లేదు



**తరుణ్** నటించిన 'శశిరేఖా పరిణయం' 2009 జనవరిలో విడుదలైంది. ఆ తర్వాత ఆ సంవత్సరంలో మాత్రమే కాదు, 2010లో కూడా తరుణ్‌కి సినిమా లేకుండా పోయింది. 2011 కూడా తరుణ్ డైరీలో ఖాళీగానే ఉండిపోయేట్లుంది చూస్తుంటే. ఇప్పటికే 7 నెలలు గడిచిపోయాయి. మిగిలిన మరో అయిదు నెలల్లో అయినా తరుణ్ సినిమా విడుదలయ్యే అవకాశం కనిపించడం లేదు. నిజానికి తరుణ్ నటించిన 'చుక్కలాంటి అమ్మాయి - చక్కనైన అబ్బాయి' చిత్రం విడుదలకు సిద్ధంగానే ఉంది. కాకపోతే, ఇప్పుడు తరుణ్ టైమ్ బాగుండకపోవడంతో విడుదలకు నోచుకోవడం లేదు. తరుణ్ నటిస్తున్న మరో రెండు చిత్రాల పరిస్థితి అయితే మరింత ఘోరం. ఇప్పుడు తరుణ్ ఉన్న పరిస్థితుల్లో ఆ సినిమాలు పూర్తవుతాయా లేదా అన్నది సైతం ప్రశ్నార్థకంగా మారుతోంది. తరుణ్ ఒక్కడితో సోలోగా సినిమా నిర్మించే సీన్ లేకపోవడాన్ని దృష్టిలో పెట్టుకుని.. అతన్ని సైడ్ హీరోగా పెట్టి శ్రీకాంత్ హీరోగా 'అనుచరుడు', శ్రీహరి హీరోగా 'యుద్ధం' అనే సినిమాల్ని మొదలుపెట్టారు. అయితే, ప్రస్తుతానికి ఆ సినిమాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. షూటింగ్ కార్యక్రమాలతో పాటు, మిగతా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని, ఫస్ట్ కాపీ తెచ్చుకున్న సినిమా విడుదల కాకపోవడం, మొదలైన సినిమాలు పూర్తి కాకపోవడం దృష్ట్యా తరుణ్ పేరు ఎత్తడానికి కూడా నిర్మాతలెవరూ సాహసించడం లేదు!

# పవన్, చరణ్ ఢీకొంటే ఏం జరుగుతుంది





ఒకే కుటుంబం నుంచి ఎక్కువమంది హీరోలు ఫీల్డులో ఉంటే ఒకసారి కాకపోతే మరోసారి అయినా పోటీ తప్పదు. ఎంత జాగ్రత్తగా ప్లాన్ చేసుకుంటున్నా కానీ మెగా హీరోల సినిమాల మధ్య చాలా కాలంగా పోటీ ఏర్పడుతోంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ సినిమాలతో ప్రతీసారీ అల్లు అర్జున్ చిత్రాలు రావడం రివాజుగా మారింది. అయితే ఈసారి పవన్‌కి బన్నీతో కాకుండా చరణ్‌తో ఇబ్బంది ఏర్పడుతోంది. దసరాకి విడుదల చేయాలని చూసిన 'కాళి' షూటింగ్ ఇంకా పూర్తి కాకపోవడంతో ప్రస్తుతానికి డిసెంబర్‌కి వాయిదా పడింది. అంటే ఎంతకాదన్నా ఇది సంక్రాంతి బరిలో నిలుస్తుంది. అదే జరిగితే రామ్ చరణ్ 'రచ్చ'కి కూడా అదే ముహూర్తం కుదిరింది. సంక్రాంతికి విడుదల చేసేందుకే రచ్చ చిత్రాన్ని చాలా వేగంగా పూర్తి చేస్తున్నారు. ఈ రెండు సినిమాలు దాదాపుగా ఒకే సమయానికి పూర్తయ్యే పరిస్థితి కనిపిస్తోంది కనుక, ఈ రెండింటి మధ్య పోటీ అనివార్యమనిపిస్తోంది. ఒకవేళ గ్యాప్ ఇవ్వాలని చూసినా కానీ ఒకటి, రెండు వారాల కంటే ఎక్కువ దూరం ఉండదనిపిస్తోంది. అంటే ఖచ్చితంగా ఒకదాని ఫలితం మరోదానిని ప్రభావితం చేసి, ఏదో ఒక సినిమాకి లాభం, మరో చిత్రానికి నష్టం తప్పదనిపిస్తోంది.

# దాసరిపై బ్యాన్ ...?



**టాలీవుడ్** పెద్దన్నని తానేనని ఫీలయిపోయే 'దర్శకరత్న' దాసరి నారాయణరావుని టాలీవుడ్ బ్యాన్ చేసేయనుందా...? ఏమోగానీ, సినిమా ఫంక్షన్ల వరకూ దాసరిని బ్యాన్ చేసేయడమే బెటరని చాలామంది నిర్మాతలు ఓ అభిప్రాయానికి వచ్చేశారు. కారణమేంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఏ ఫంక్షన్‌కి పిలిచినా, ఆ ఫంక్షన్‌లో తన డబ్బా కొట్టుకోవడం.. ఇతరుల్ని చిన్నచూపు చూడ్డం దాసరికి అలవాటైపోయింది బాగా. మరీ ముఖ్యంగా ఈ మధ్య ఓ సినిమా ఫంక్షన్‌లో 'టాలీవుడ్‌లో అందరూ సన్నాసులే..' అనడం ద్వారా దాసరి చాలామంది ఆగ్రహానికి గురయ్యారు. తెలుగు సినిమా టైటిల్‌కి అచ్చ తెలుగు టైటిల్ పెట్టే విషయమై దాసరి చేసిన ఆ వ్యాఖ్యలు పబబే అయినా, అంత ఘాటుగా ఆ వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం లేదని చాలామంది తెలుగు సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. పైగా, మెగా ఫ్యామిలీ మీద అక్కసుతో పదే పదే నీచమైన వ్యాఖ్యలు చేయడం.. ఇతరత్రా కారణాలు.. వెరసి దాసరి అంటే శతాధిక చిత్రాల దర్శకుడు.. అన్న గౌరవం ఆయనమీద పోతోందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అఫీషియల్‌గా బ్యాన్ చేయడం కాదు గానీ.. కొన్నాళ్ళపాటు ఆయన్ని సినిమా ఫంక్షన్లకు పిలవకూడదని ఓ డజను మంది దాకా నిర్మాతలు ఫిక్సయిపోయినట్లు తెలుస్తోంది. టాలీవుడ్‌లో ఒకప్పుడు దర్శకుడిగా తిరుగులేని విజయాలు అందించి, టాలీవుడ్‌కి పెద్ద దిక్కుగా ప్రస్తుతం చెప్పకోబడ్తోన్న దాసరి, తన చెత్త బిహేవియర్ కారణంగా తన ఇమేజ్‌ని తానే చెడగొట్టుకుంటుండడం దురదృష్టకరం.



# బన్నీ డ్యాన్సలు చేయగలడా?

**అల్లుఅర్జున్‌కి** వైద్యం ఏమిటి అనుకుంటున్నారా? అదేనండీ ఆర్య సినిమా షూటింగ్‌లో బన్నీ కొన్ని రిస్కీ షాట్స్ చేశాడు. ఆ షూటింగ్‌లో బన్నీ చేతికి గాయం అయ్యింది. అది తగ్గకుండానే వరుడు సినిమా షూటింగ్‌లో పాల్గొన్నాడు. దాంతో ఆ గాయం మరింత ఎక్కువైంది. మధ్యలో ట్రీట్‌మెంట్ తీసుకుని ఆ గాయంతోనే 'బద్రినాథ్' సినిమా షూటింగ్‌ను కూడా పూర్తి చేసేశాడు. కానీ ఆ గాయం మానలేదు. అందుకోసమే బన్నీ ఆస్ట్రేలియా వెళ్లి పెర్త్‌లో వైద్యం చేయించుకోవాలని అనుకుంటున్నాడు. టాలీవుడ్‌కి డాన్సుల్లో తానే నెంబర్‌వన్ అనిపించుకుంటోన్న అల్లు అర్జున్ భుజానికి సర్జరీ నిమిత్తం ఆస్ట్రేలియా వెళ్లాడన్న వార్త అతని అభిమానుల్ని కలవరపాటుకు గురిచేసింది. సినీ నటులు గాయాల పాలవడం కొత్తేమీ కాదు. గాయాల పాలైనా అవి వారి కెరీర్‌ని ఇబ్బంది పెట్టిన సందర్భాలు చాలా తక్కువ కాబట్టి, అభిమానులు మొదట్లో అందోళనచెందినా తర్వాత్తర్వాత సరిపెట్టుకుంటుంటారు.

చిరంజీవి, నాగార్జున, వెంకటేష్, బాలకృష్ణ.. ఇలా చాలామంది హీరోలు తమ కెరీర్‌లో ఎప్పుడో ఒకప్పుడు గాయాల పాలవడం... కొన్నాళ్లు వాటి కారణంగా ఇబ్బందులు పడడం తెల్సిన విషయాలే. కెరీర్ తొలినాళ్లలో తగిలిన దెబ్బ కారణంగా, నాగార్జున ఇప్పటికీ డాన్సుల్లో, ఫైట్స్‌లో ఇబ్బంది పెడ్తారన్న సంగతి 'మాస్' సినిమా టైమ్‌లో బాగా వెలుగు చూసింది. ఆ తర్వాత పెద్దగా డాన్స్ చేయడానికి నాగార్జున ఇంట్రెస్ట్ చూపలేదు. చిరంజీవికి సైతం ఈ పరిస్థితి ఎదురయ్యింది గతంలో. మరి అల్లుఅర్జున్ సంగతేంటి? 'ఆర్య-2' టైమ్‌లో తగిలిన గాయం 'వరుడు' సినిమా టైమ్ తిరగేసిన వైనం... 'బద్రినాథ్' టైమ్‌లో ఆ గాయం ముదరడం... ఇవన్నీ బన్నీ అభిమానుల్ని ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుం ఇదే గాయానికి చికిత్స కోసం ఆస్ట్రేలియా వెళ్లిన బన్నీ, మేజర్ చికిత్స తర్వాత మునపటిలా డాన్సుల్లో హల్‌చల్ చేస్తాడా? అన్నది ప్రస్తుతానికైతే సస్పెన్సే. గాయంతీవ్రమైనది... అన్న సంకేతాలు మీడియాకి వస్తుండడంతో, ఇదివరకటి హుషారు బన్నీలో ఏ మేరకు ఉంటుందనే విషయమై రకరకాలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ ఊహాగానాలకు తెరపడాలంటే, మెగా ఫ్యామిలీ నుంచి బన్నీ గాయంపై స్పష్టమైన ప్రకటన వెలువడాల్సిందే. అయితే చికిత్స చేయించుకొని తిరిగి వచ్చిన అల్లూ అర్జున్ మీడియా ప్రతినిధులు ఎదురైనప్పుడు ఈ టాపిక్ చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నాడు. మరెందుకు ఇలా చేస్తున్నాడంటారు.



# శంకర్ దర్శకత్వంలో.... బాలయ్య

**బాలకృష్ణ** హీరోగా ఎన్. శంకర్ స్వీయ దర్శకత్వంలో ఓ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల సింహాతో బాలయ్య ఉత్తమ నటుడిగా నందికి ఎంపికైన సంగతి తెలిసిందే. ఆ ఎంపిక కమిటీకి ఎన్. శంకర్ అధ్యక్షుడు. రెండేళ్లుగా డేట్స్ కోసం బాలయ్య వెంటపడుతున్న శంకర్‌కి... నందితో ఈ తడవ మార్గం సుగమం అయినట్టేనని ఫిలింనగర్‌లో చర్చలు నడుస్తున్నాయి. సున్నిత భావాలను హృద్యంగా తెరకెక్కించడంలో అందెవేసిన ఎన్. శంకర్ దర్శకత్వంలో బాలకృష్ణ నటిస్తే... అది భారీ హిట్టేననేది అభిమానుల మనసులోని మాట. ఎప్పటికప్పుడు కొత్త కాంబినేషన్స్ పట్ల ఉత్సాహం చూపే బాలయ్య ఒకప్పుడు తనకు హిట్లు ఇచ్చిన దర్శకుల కాంబినేషన్స్ ఏ మాత్రం ఆశాజనకంగా కనిపించడం లేదు... ముందుముందు ఏమి జరుగుతుందో...



# పాపం బక్కచిక్కిపోయింది

**'కొత్త బంగారులోకం'** సినిమాలో హీరోయిన్ శ్వేతాబసు ప్రసాద్ గుర్తుందా..? 'ఎకడా..' అంటూ తెలుగు ప్రేక్షకుల్ని కవ్వించిన ఈ బెంగాలీ బొద్దుగుమ్మ, తొలి సినిమా తర్వాత ఇంకా లావెక్కిపోయి.. స్క్రీన్‌పై ప్రేక్షకులు భరించలేకుండా తయారయ్యింది. తనీష్ హీరోగా వచ్చిన 'రైడ్' సినిమాలోనూ, నిఖిల్ హీరోగా తెరకెక్కిన 'కళావర్ కింగ్' సినిమాలోనూ వైభవ్ హీరోగా రూపొందిన 'కాస్కో' సినిమాలోనూ కన్పించినా, తన ఖాతాలో ఒక్క హిట్టూ వేసుకోలేకపోయిన శ్వేతా బసు ప్రసాద్, ఉదయ్‌కిరణ్ సరసన 'నువ్వెక్కడుంటే నేనక్కడుంటా' సినిమాలో నటిస్తే, ఆ సినిమా అసలు సోదిలేకే లేకుండా పోయింది. తాజాగా, వరుణ్ సందేశ్‌తో 'ప్రియుడు' సినిమాలో జతకడ్తోన్న శ్వేతా బసు ప్రసాద్, తన కెరీర్‌కి తన బరువే అడ్డంకి అన్న విషయం తెలుసుకుందో ఏమో గానీ, ఈ మధ్య బాగా సన్నబడిపోయి కన్పిస్తోంది. బక్కచిక్కిపోయిన అమ్మడిలో 'గ్లామర్' పూర్తిగా కొరవడింది. ఫేస్‌లో అసలు 'గ్లో' లేకుండా దర్శనమిస్తోందిప్పుడు శ్వేతా బసు ప్రసాద్. అంతేకాదండోయ్.. నిర్మాతల్ని వేపుకుతింటుందన్న ఆరోపణలు ఎదుర్కొనడంతో, ఇప్పుడిప్పుడే సినీ పరిశ్రమతో సత్సంబంధాల కోసం ప్రయత్నిస్తోందట. ఏం లాభం..? కారు డ్రైవర్‌తో ఎఫైర్.. అంటూ ఆమె రేంజ్ గాసిప్స్ కారణంగా బాగా దిగజారిపోయింది. ఈ తరుణంలోకెరీర్‌ని శ్వేతా బసు ప్రసాద్ ఎలా చక్కదిద్దుకుంటుందో గానీ, 'ప్రియుడు' సక్సెస్ అయితే 'కొత్త బంగారు లోకం' కాంబినేషన్ మళ్ళీ హిట్టు కొట్టిందనే ఇమేజ్ అయితే ఆమెకు దక్కుతుంది. చూద్దాం.. ఏ జరుగుతుందో..!





# మళ్లీ... ఎన్టీఆర్ ఫ్లాప్ కాంబినేషన్

**మహేష్** హీరోగా పూరీ కాంబినేషన్‌లో ఆర్‌ఆర్ మూవీ మేకర్స్ వెంకట్ నిర్మిస్తున్న 'ది బిజినెస్ మేన్' ఆగష్టు 15న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ చిత్రం షూటింగ్‌ని ఫాస్ట్‌గా కంప్లీట్ చేసి జనవరి 12కి రిలీజ్ చెయ్యాలని ప్లాన్ చేస్తున్నాడు పూరీ. ఎందుకంటే జనవరి నుండి ఎన్టీఆర్‌తో ఓ సినిమా చేయబోతున్నాడు. పూరి జగన్నాథ్, ఎన్టీఆర్‌ల కలయికలో రూపొందిన 'ఆంధ్రావాలా' చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా రాలేదు. ఇక అందరి హీరోలకు హిట్‌లు ఇచ్చిన పూరీకి ఎన్టీఆర్‌కు కూడా ఓ హిట్ ఇవ్వాలని వుందట. అందుకే ఎన్టీఆర్‌తో పూరి ఓ సినిమా తెరకెక్కించడానికి సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఇటీవల ఈ ఇద్దరి మధ్య ఈ చిత్రానికి సంబంధించిన చర్చలు కూడా జరిగినట్లుగా తెలిసింది. మహేష్‌తో రూపొందించే 'ది బిజినెస్ మాన్' తర్వాత ఎన్టీఆర్‌తో పూరీ రూపొందించనున్న చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుందని సమాచారం. ఎన్టీఆర్ కెరీర్‌కి 'ఆంధ్రావాలా' వంటి డిజాస్టర్ ఇచ్చిన పూరీ ఒక మంచి కమర్షియల్ హిట్ ఇవ్వాలని తాపత్రయ పడుతున్నాడు. ఈ చిత్రానికి సంబంధించిన స్టోరీ డిస్కషన్స్ జరుగుతున్నాయి. 'ది బిజినెస్ మాన్' రిలీజ్ అవ్వగానే ఈ ప్రాజెక్ట్ చెయ్యాలనుకుంటున్నాడు పూరీ. దీనికి ఎన్టీఆర్ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో పూరీ టీమ్ ఈ ప్రాజెక్ట్ వర్క్ స్పీడప్ చేసింది. అంటే... మరో 'ఆంధ్రావాలా'కు శ్రీకారం చుడుతున్నారన్నమాట. ఈ సారైన 'ఫ్లాప్' రిపీట్‌కాకుండా ఎన్టీఆర్‌కు హిట్టిస్తాడేమో చూద్దాం..



# ఐదు భాషల్లో ముని - 3

**ముని** సీక్వెల్ అంటూ... కాంచన సినిమాని తెరకెక్కించిన కొరియోగ్రాఫర్ టర్న్‌డ్ డైరెక్టర్ లారెన్స్... ముని సీక్వెల్ పర్వంలో మూడో చిత్రానికి సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం టైటిల్ విషయంలో సమాలోచనలు చేస్తున్న లారెన్స్... ఇదే సినిమాతో బాలీవుడ్‌లోనూ ఎంటర్ అయ్యేందుకు ప్రయత్నిస్తున్నాడట. ఏకకాలంలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ముని-3ని తెరకెక్కించాలన్నది లారెన్స్ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. సాదాసీదా డబ్బింగ్‌లా కాకుండా ఏక కాలంలో తమిళ, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కించాలన్నది లారెన్స్ ఆలోచన అట. అయితే కీలక సన్నివేశాల్ని మాత్రమే విడిగా చిత్రీకరించాలనీ,... మిగతా పార్ట్‌ని తమిళ-తెలుగుల్లో చిత్రీకరిస్తే బెటరనే మరో ఆలోచన కూడా వుందట లారెన్స్ మదిలో. అంతేకాదు, ఈ సినిమాలో ఏకంగా ఐదుగురు హీరోయిన్లు నటించనున్నారని కోలీవుడ్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. 'ముని' సినిమాకి 'కాంచన'కీ చాలా తేడాలున్నట్టే... మూడో పార్ట్ మొదటి రెండు సినిమాలకి పూర్తి భిన్నంగా ఉండేలా లారెన్స్ కథను రెడీ చేసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఏ ముహూర్తాన 'కాంచన' మొదలెట్టాడో కాని ఆ సినిమా లారెన్స్‌కు అన్ని భాషల్లోను మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. దాంతో తనంత గొప్పదర్శకుడు లేనేలేడని తెగ విర్రావీగుతున్నాడు లారెన్స్. అన్నీ కుదిరితే ప్రభాస్‌తో తెరకెక్కుతోన్న 'రెబల్' సినిమా విడుదలయ్యేలోపే లారెన్స్ 'ముని పార్ట్ త్రీ'ని అనౌన్స్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



# నాగ్‌ని పడగొట్టేశాడు

**సినిమా** హిట్టవుతుందా... నిర్మాతకు కనీసం పెట్టిన పెట్టుబడి అయినా వస్తుందా... లేక నెత్తిన చెంగేసుకుని వెళ్లిపోతాడా....? వంటి విషయాలన్నీ సెకండరీ. ఒక రచయిత సక్సెస్ హీరోలను వెల్లికిలా పడగొట్టడంపైనే ఆధారపడి ఉంటుంది. ఈ సినిమా మనం చేయకపోతే జీవితంలో ఏమైనా కోల్పోయినవాళ్ళం అవుతామేమోనన్న భావనను హీరోలకు కలిగించగలిగే సత్తా వున్న రచయితలు మాత్రమే ఇక్కడ సక్సెస్ అవుతారు. ఇలాంటి సత్తా పుష్కలంగా ఉండబట్టే గత పదేళ్లుగా హిట్ లేకపోయినా పరుచూరి బ్రదర్స్ ఇండస్ట్రీలో మనగలుగుతున్నారు. ఈ టాలెంట్ జె.కె. భారవి కూడా సొంతం చేసకున్నట్లున్నాడు. స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న 'జగద్గురు ఆదిశంకరాచార్య' అనే సినిమాలో నాగార్జునతో ఓ ప్రత్యేక అతిథి పాత్ర పోషింపజేసేందుకు అంగీకరింపజేయడంలో సఫలీకృతమయ్యాడు. తనకు 'అన్నమయ్య', 'శ్రీరామదాసు', వంటి చిత్రాలకు కథనందించింది జెకె భారవేననే కృతజ్ఞతతో నాగార్జున ఈచిత్రంలో అతిథి పాత్ర పోషించేందుకు అంగీకరించి ఉంటాడు. 'అన్నమయ్య', 'శ్రీరామదాసు' చిత్రాలను మినహాయిస్తే... జెకె భారవి అందించిన కథలతో రూపొందిన 'లవ్1999', 'శ్రీమంజునాథ', 'శ్రీపాండురంగడు' వంటి చిత్రాలన్నీ ఫ్లాపులే. అందుకే నాగార్జునతో షిర్డిసాయిబాబా చిత్రాన్ని రూపొందిస్తున్న రాఘవేంద్రరావు ఆ సినిమాకు కథనందించే పనిని జెకె భారవికి అప్పగించే సాహసం చేయలేకపోయాడు.

# 'ఆ' రీమేక్‌లో హీరోగా అల్లు శిరీష్



**అల్లు శిరీష్‌కి** ఎప్పటినుంచో హీరో కావాలనే కోరిక ఉంది. అయితే మంచి కథ కోసం ఎదురుచూస్తున్న అల్లు శిరీష్ తన ఎంట్రీకి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. తెలుగులో సూపర్‌హిట్టైన 100% లవ్ చిత్రాన్ని తమిళంలో తననే హీరోగా పెట్టుకుని రీమేక్ చేసుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నట్లు సమాచారం. నాగచైతన్య చేసిన పాత్రలో అల్లు శిరీష్ కనిపిస్తారు. ఇక తమన్నానే హీరోయిన్‌గా అడగాలని ప్లాన్ చేస్తున్నారు. తమిళ దర్శకుడు కన్నన్ ఈ చిత్రం డైరెక్ట్ చేయటానికి అంగీకరించారని చెప్తున్నారు. గీతా ఆర్ట్స్ పతాకంపై ఈ చిత్రం నిర్మితం కానుంది. అందుకోసమే మొదట డబ్బింగ్ చేసి తమిళంలో రిలీజ్ చేద్దామనుకున్న ఈ చిత్రాన్ని ఆపుచేసారు. ఇక ప్రస్తుతం తమిళంకు సరపడ మార్పులు చేసే పనిలో దర్శకుడు ఉన్నాడని, అల్లు అరవింద్ స్క్రిప్టు ఫైనలైజ్ చేస్తే సెట్స్‌కి వెళ్ళి సంక్రాంతికి విడుదల పెట్టుకుందామనే స్పీడులో ఉన్నారు. ఇక 100% లవ్ రీమేక్ చేయటం ద్వారా విజయాన్ని కొనసాగించినట్లు అవుతుందని, మంచి మార్కెటింగ్ స్ట్రాటజీగా చెప్తున్నారు.






# నగ్నంగా... రీమాసేన్

**సినిమా** పబ్లిసిటీ కోసం మార్ఫింగ్ చేసి నా నగ్న చిత్రాలను మార్కెట్లో విడుదల చేసారు. ఆ నిర్మాతలను వదిలిపెట్టను.. కేసు వేస్తాను... మా లాయర్‌తో సంప్రదింపులు జరుపుతున్నానంటోంది. రీమాసేన్. 'చిత్రం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ రీసెంట్‌గా 'ఇతి శ్రీకాంత' అనే బెంగాలి సినిమాలో చేసింది. ప్రఖ్యాత బెంగాలీ రచయిత శరత్ రాసిన నవల ఆధారంగా ఆ చిత్రం రూపుదిద్దుకొంది. ఇతి శ్రీకాంతను ఇప్పుడు తమిళంలో అనువదిస్తున్నారు. అంజన్‌దాస్ దర్శకత్వం వహించారు. జాతీయ స్థాయిలో రెండు పురస్కారాలు కూడా వచ్చాయి. అందులో రీమా చేసింది చిన్న పాత్రే అయినా, తమిళ ప్రేక్షకుల్ని ఆకర్షించడానికి పోస్టర్ల నిండా రీమా శృంగార భంగిమలతో వేసారు. వీపున ఏ విధమైన అచ్ఛాదనా లేకుండా కనిపిస్తున్న రీమాసేన్ పోస్టర్లు తమిళ ప్రేక్షకుల్ని ఆకట్టుకొంటున్నాయి. ఈ సందర్భంగా మండిపడ్డ రీమాసేన్ మీడియాతో మాట్లాడుతూ... 'ఆ పోస్టర్స్‌లో ఉన్నది నేను కాదు. నా తల అతికించి మార్ఫింగ్ చేశారంతే...' అని రీమా వ్యాఖ్యానించింది. అంతేకాదు తమిళ నిర్మాతపై న్యాయపోరాటం చేస్తానని ప్రకటించింది. "ఇతి శ్రీకాంత... చాలా మంచి సినిమా. అందులో నేను నటించిన మాట వాస్తవమే. అయితే... శృంగార భంగిమలతో కనిపిస్తున్న చిత్రాలు నావి కావు. ఇదంతా ప్రచారం కోసం నిర్మాతలు వేస్తున్న ఎత్తుగడ. ఈ విషయంలో నేను నా న్యాయవాదుల సలహాలు తీసుకొంటున్నాను" అని చెబుతోంది... ఇది చూస్తుంటే ఇదంతా పబ్లిసిటి స్టంట్‌లా కనిపిస్తోంది






# 'వెన్నెల' వృధా చేసుకుంటే అమావాస్యే...

**తను** నటించిన తొలి చిత్రం 'వెన్నెల'ను తన ఇంటిపేరుగా చేసుకుని 'వెన్నెల కిషోర్'గా ఇప్పుడిప్పుడే మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న వర్ధమాన హాస్యనటుడు అతను. అతని కెరీర్‌పై వెన్నెల ప్రసరించడం ఇప్పుడే మొదలయ్యింది. వెన్నెల కురవడం మొదలైందంటే... రోజురోజుకూ అది పెరిగి పున్నమి నాటికి దేదీప్యమానంగా వెలుగులు విరజిమ్ముతుంది. ఎంతో తపస్సు చేస్తే గానీ ఎంతో అదృష్టం ఉంటేనే కానీ ఆ వెన్నెల ప్రసరించడం అన్నది జరుగదు. అలాంటి వెన్నెలను సద్వినియోగం చేసుకోకుండా వెన్నెల 1 1/2 (వెన్నెల ఒన్ అండ్ ఆఫ్) పేరుతో స్వీయ నిర్మాణం, దర్శకత్వంలో సినిమా తీసేందుకు సన్నాహాలు చేసుకుంటూ.... వెన్నెల కిషోర్‌లేనిపోని రిస్క్ చేస్తున్నాడని పరిశ్రమలో పలురువు వ్యాఖ్యానిస్తున్నారు. సునీల్ హీరోగా మాత్రమే చేయాలని డిసైడ్ అయ్యాక, వేణుమాధవ్ ఎక్స్‌ట్రాలను తట్టుకోలేక పక్కన పెట్టడం మొదలయ్యాక... బ్రహ్మానందాన్ని భరించడం భారీ నిర్మాతలకు తప్ప... మధ్య, చిన్న తరగతి నిర్మాతలకు కష్టంగా ఉండే పరిస్థితి స్టార్ట్ అయ్యాక... హీరో వెంటే ఉంటూ కామెడీ పండించే హాస్య నటుడి స్లాట్ ఖాళీగా ఉంది టాలీవుడ్‌లో. ఆ స్లాట్‌ను సొంతం చేసుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి, పొట్టివేణు వంటి వారు పడరాని పాట్లు పడుతూ, నానా రకాల పాట్లు పడుతూ, విపరీతంగా ట్రై చేస్తున్నా.... సదరు స్లాట్ మాత్రం వారికి దక్కకుండా వెన్నెల కిషోర్‌ను వెతుక్కుంటూ వచ్చి అతనిపై వాలింది. అయితే అతనేమో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో బిజీగాఉండడం మానసేది... తనలో హాస్యనటుడు మాత్రమే కాదు.. ఒక గొప్ప దర్శకుడు కూడా ఉన్నాడని నిరూపించుకోవడంలో బిజీ అయిపోవాలని తహతహలాడుతున్నాడు. వెన్నెలను వృధా చేసుకుంటే ఆ తర్వాత వచ్చేది అమావాస్యేనని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు కదా!

# తండ్రి మాట వినని వెంకటేష్



**ఒకప్పుడు** తన బ్యానర్‌లో సూపర్‌హిట్ ఇచ్చి తన జీవితం సినిమాకే అంకితం చేసిన సీనియర్ నిర్మాత డి రామానాయుడు. వయస్సు మీదపడిన ఆయన ఇప్పటికీ సినిమాలు చేస్తూ తనను తాను బిజీ చేసుకుంటున్నారు. ఆయన కుమారుడు సురేష్‌బాబు మాత్రం సినిమాలు తీయటానికి భయపడుతున్నా నాయుడుగారు మాత్రం తన మీద, కథ మీద నమ్మకం కోల్పోక ఇంకా ప్రస్థానం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకి తన మనవడు నాగచైతన్యతోనూ, తన కుమారుడు వెంకటేష్‌తోనూ సినిమా చేయాలని ఆలోచనలో ఉన్నారు. నాగచైతన్య విషయం ప్రక్కన పెడితే వెంకటేష్‌తో ఆయన మనసంతా నువ్వే దర్శకుడు వియన్ ఆదిత్యతో సినిమా ప్లాన్ చేసే ఆలోచనలో ఉన్నారు. ఈ విషయం ప్రస్తావిస్తూ రామానాయుడు.."వెంకటేష్‌కి భూపతిరాజు చెప్పిన కథ బాగుంటుంది.. వాడు సరేనంటే ఈ సినిమాని ఆదిత్య డైరెక్షన్‌లో తీస్తాను' అని అంటున్నాడు. అయితే వెంకటేష్ ఈ ప్రాజెక్టుకి ఇంకా గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మరి వరస ఫ్లాపుల్లో ఉన్న వియన్ ఆదిత్యతో వెంకటేష్ సినిమా చేస్తాడా అనేది ఇప్పుడు రామానాయుడికి సస్పెన్స్. ఆయన కథను నమ్మి సినిమా చేస్తే ఆయన తర్వాత జనరేషన్ కేవలం కాంబినేషన్‌ని నమ్మి మాత్రమే ముందుకెళ్లే పరిస్థితి కనపడుతోంది. ఈ పరిస్తితుల్లో వియన్ ఆదిత్యకు వెంకటేష్ డేట్స్ ఎంతవరకూ ఇస్తాడనేది సందేహమే. అయితే ఈ మధ్య కాలంలో అన్నీ 'ఫ్లాప్'లే చేస్తున్న వెంకీ ఈ సినిమా పట్ల ఆసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.



# పవన్ కళ్యాణ్ అదరకొట్టేశాడా?

**కొమరం పులి,** తీన్‌మార్ చిత్రాల పరాజయంతో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో నిరాశ నిస్పృహలు అలముకున్నాయి. అందుకే పవన్ తాజా సినిమా కాళి గురించి ఎక్కడా అంతగా సందడి లేదు. తాను తీన్‌మార్‌తో అభిమానుల్ని నిరాశపరచిన సంగతి గుర్తించిన పవన్ కాళి చిత్రంతో వారిని పూర్తి స్థాయిలో అలరించాలని చూస్తున్నాడు. ఈ చిత్రంలో పవన్ అద్భుతమైన డాన్సులేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. ఇటీవలి కాలంలో అసలు డాన్సులు చేయడమే మానేసిన పవన్‌కళ్యాణ్ ఈసారి ఫాన్స్‌ని కూడా సర్‌ప్రైజ్ చేస్తాడని అంటున్నారు. కాళి చిత్రంలో తీన్‌మార్ డాన్సులు చాలా ఉంటాయని, తమ్ముడు, ఖుషీనాటి పవన్‌కళ్యాణ్ గుర్తొస్తాడని చెబుతున్నారు. అంత నమ్మకంగా చెబుతున్న వారి మాటలు వింటుంటే నిజంగానే కాళిలో పవన్ అదరగొట్టేస్తున్నాడని అనిపిస్తోంది. ఈ చిత్రంలో అతను పోషిస్తున్న పాత్ర కూడా ఇంతవరకు ఎప్పుడూ చూడనిదని అంటున్నారు. పవన్ ఇమేజ్‌ని పూర్తిగా స్టడీ చేసి మరీ దర్శకుడు విష్ణువర్ధన్ ఈ పాత్రని తీర్చిదిద్దాడట. ఈ న్యూస్‌తో ఉత్సాహం వచ్చిన అభిమానులెవరైనా ఉంటే కాళి హంగామా స్టార్ట్ చేసుకోవచ్చన్నమాట.



# ఇడియట్‌తో ఇలియానా



**పోకిరి** సినిమాతో ఇలియానాని టాప్ హీరోయిన్‌ని చేసిన పూరీ జగన్నాథ్ మళ్లీ ఆమెతో మరో చిత్రం చేయబోతున్నాడు. రవితేజ హీరోగా పూరి డైరెక్షన్‌లో చేయబోతున్న ఇడియట్-2లో ఇలియానా హీరోయిన్‌గా నటిస్తుంది. ఇడియట్‌కి సీక్వెల్‌గా తీస్తున్న ఈ చిత్రం వచ్చే యేడాది జనవరిలో మొదలవుతుంది. రవితేజతో ఇది ఇలియానాకి మూడో చిత్రం అవుతుంది. ఖతర్నాక్, కిక్ చిత్రాల్లో కలసి నటించిన ఈ జంటకి ఒక హిట్, ఒక ఫ్లాప్‌తో ఫిఫ్టీ ఫిఫ్టీ రికార్డు వుంది. కొంతకాలంగా హిట్లు లేక డీలా పడ్డ ఇలియానాకి ఈ చిత్రంలో నటించే అవకాశం రావడం అదృష్టమేనని చెప్పాలి. ఇలియానాకి ఐరన్‌లెగ్ ముద్రవేసి ఆమెని అంతా దూరంగా పెడుతున్న దశలో పూరీ పిలిచి మరీ ఈ చిత్రంలో అవకాశమిస్తున్నాడు. అలాగే పోకిరితో ఆమె జీవితాన్ని మలుపు తిప్పిన పూరీ ఇంకోసారి అదే మ్యాజిక్ ఇలియానాకి తిరిగి మంచి రోజులు తెస్తాడేమో చూడాలి. ఇన్నాళ్ళూ ఓ ఊపు ఊపిన ఈ గోవా చిన్నది ఈ సినిమాతో ఐరన్‌లెగ్ ఇమేజ్ పోగొట్టుకుంటుందేమో.

# నితిన్ 'దూకుడు' భజన

**ఏ ఎండకి** ఆ గొడుగు పట్టాలి అనే సామెతని తు.చ. తప్పకుండా అమల్లో పెడుతున్నాడు ఫ్లాపుల్లో పడి కొట్టుమిట్టాడుతున్న నితిన్. వరుసగా పదిహేను ఫ్లాపుల్లో నటించి రికార్డు నెలకొల్పిన నితిన్, ఈ యేడాదిలోనే 'ఇష్క్' అనే సినిమాతో మరోసారి బాక్సాఫీస్‌తో అమీ తుమీ తేల్చుకోబోతున్నాడు. ఈ చిత్రానికి ఆయా హీరోలు మద్దతు కావాలనే ఉద్దేశంతోనో లేక జెన్యూన్ ఇష్టంతోనే నితిన్ ఇప్పుడు మహేష్ భజన చేస్తున్నాడు. పవన్‌కళ్యాణ్‌కి వీరాభిమానినని చెప్పుకునే నితిన్ అతని సినిమా వచ్చినప్పుడు హడావిడి చేస్తుంటాడు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇటీవల అతను మహేష్ నామస్మరణ కూడా మొదలుపెట్టాడు. ఖలేజా టైమ్‌లో మహేష్‌కి మద్దతు పలికిన నితిన్ తాజాగా 'దూకుడు' చిత్రానికి కూడా అది రిపీట్ చేస్తున్నాడు. పవర్‌స్టార్, సూపర్‌స్టార్ అభిమానుల్ని కలిపి బుట్టలో వేసుకుంటే తాను సూపర్-పవర్‌స్టార్ అయిపోవచ్చని ఆశిస్తున్నాడో ఏమో? పనిలో పనిగా అక్కినేని, నందమూరి హీరోలకి కూడా నితిన్ గొడుగు పట్టేస్తే ఆయా హీరోల అభిమానుల్లో చెరో పదిశాతం మంది మద్దతిచ్చినా నితిన్ హిట్టు మెట్టు ఎక్కేస్తాడేమో చూడాలి?



# తెలుగమ్మాయి దూసుకుపోతుందా..



**తెలుగమ్మాయి..** అనగానే సలోనీ గుర్తుకొస్తుంది. 'మర్యాద రామన్న' సినిమా పేరు చెప్పి ఆమెకు అంత పాపులారిటీ లభించింది మరి. ఇక్కడ మనం చెప్పుకుంటోన్న తెలుగమ్మాయి.. అచ్చంగా పదహారణాల తెలుగమ్మాయి మధుశాలిని గురించి. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకొచ్చిన మధుశాలినికి తెలుగులో అవకాశాలైతే వచ్చాయి గానీ, సరైన సక్సెస్ మాత్రం ఆమెకు ఇప్పటిదాకా దక్కలేదు. సరైన ఛాన్స్ దొరికితే తన సత్తా చాటుకుంటానని చాలా సందర్భాల్లో చెప్పుకొచ్చిన మధుశాలిని దశ తిరిగే ఛాన్స్ వచ్చిందామెకు సంచలన దర్శకుడు వర్మనుంచి. వర్మ తెరకెక్కిస్తోన్న 'డిపార్ట్‌మెంట్' సినిమాలో అమితాబ్, సంజయ్‌దత్ వంటి బాలీవుడ్ స్టార్స్ సరసన వారితోపాటు ఓ లేడీ గ్యాంగ్‌స్టర్‌గా కన్పించబోతోంది మధుశాలిని. దాంతో, వర్మ బ్రాండ్ గర్ల్.. అంటూ మధుశాలిని గురించి బాలీవుడ్‌లో బోల్డంత డిస్కషన్ జరుగుతోంది. 'డిపార్ట్‌మెంట్' సినిమా గనుక సక్సెస్ అయితే, తెలుగమ్మాయి మధుశాలిని కెరీర్ బాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో దూసుకుపోతుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చూద్దాం.. అనూహ్యంగా దక్కిన ఛాన్స్‌ని మధుశాలిని ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటుందో.!




# కోర్టుకు హాజరౌతున్న ఎన్టీఆర్

**2009** అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపి తరుపున ఎన్టీఆర్ ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే రాష్ట్రమంతా పర్యటించిన ఎన్టీఆర్ ఖమ్మం నుంచి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్‌కు గురైన సంగతి తెలిసిందే. కాగా ఇప్పుడు ఆ కేసు విచారణలో భాగంగా ఎన్టీఆర్ నల్లగొండ జిల్లా సూర్యాపేట కోర్టుకు హాజరు కావాల్సి వుంది. గతంలో కూడా 2 సార్లు కోర్టుకు ఆయన అటెండ్ కాలేదు. కానీ ఈ సారి తప్పని సరిగా హాజరు కావాలని కోర్టు సమన్లు పంపించిందని తెలిసింది. ఇక ఈసారైనా ఎన్టీఆర్ కోర్టుకు హాజరవుతాడో లేదో చూడాలి.

# 'రావణ' పాత్రలో మోహన్‌బాబు

**'అన్నమయ్య'**, 'శ్రీరామదాసు' సినిమాలతో పౌరాణిక చిత్రాలు ఇప్పుడు తీస్తే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావే తీయాలనేంతగా, రాఘవేంద్రరావు పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం రాఘవేంద్రరావు 'రావణ' పాత్రకు శ్రీకారం చుట్టే పనిలో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రానికి 'రావణ' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. మోహన్‌బాబు 'రావణ' సినిమాలో టైటిల్‌రోల్ పోషించనున్నాడు. తమ కాంబినేషన్‌లో చాలా కమర్షియల్ హిట్స్ వచ్చాయనీ, 'రావణ' వాటిని మించేలా ఘనవిజయం సాధిస్తుందని దర్శకుడు రాఘవేంద్రరావు అంటుంటే,



ఎన్టీఆర్, ఎస్వీఆర్ వంటి మహానటులు పోషించిన 'రావణ' పాత్రలో ఒదిగిపోయేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానంటున్నాడు మోహన్‌బాబు. అత్యాధునిక టెక్నాలజీని ఈ సినిమా కోసం వాడబోతున్నారు. బడ్జెట్‌పరంగా ఈ సినిమా తన కెరీర్‌లోనే టాప్ ప్లేస్‌లో నిలుస్తుందంటున్నాడు మోహన్‌బాబు. అసలు ఎప్పటి నుంచో పౌరాణిక పాత్రల్లో నటించాలని తెగ తాపత్రయపడిపోతున్నాడు మోహన్‌బాబు. కానీ ఇతగాడి ఓవర్ యక్షన్‌ను భరించలేని నిర్మాతలు ఎవ్వరూ ఈ సాహసానికి ఇంతవరకు ఒడిగట్టలేకపోయారన్నది వాస్తవం.

# బాలకృష్ణతో జతకడుతున్న త్రిష



**తెలుగులో** దాదాపు అందరు పెద్ద హీరోలతో కలిసి నటించిన త్రిష ఇప్పుడు బాలకృష్ణతో జతకట్టబోతోంది. బి.గోపాల్ దర్శకత్వంలో బెల్లంకొండ సురేష్ నిర్మిస్తున్న 'హరహర మహాదేవ' చిత్రంలో త్రిష హీరోయిన్‌గా ఎంపికైంది. గతంలో చిరంజీవి, బాలకృష్ణ వంటి హీరోలతో నటించనని మొండికేసిన త్రిష ఇప్పుడు ఛాన్సులు కరువైపోవడంతో ఈ సినిమా ఒప్పుకుందని తెలుస్తోంది. అదీగాక ప్రస్తుతం బెల్లంకొండ బేనర్‌లోనే వెంకటేష్ హీరోగా బాడీగార్డ్ రీమేక్ చేస్తున్న చిత్రంలో కూడా త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పుడదే ప్యాకేజీలో బాలకృష్ణ సినిమాకి కూడా ఎంపికైందట. అప్పట్లో చిరంజీవితో 'స్టాలిన్'లో నటించడానికి అతి కష్టంమీద ఒప్పుకున్న త్రిష ఇప్పుడు బాలకృష్ణ సినిమాకి అడగడమే ఆలస్యం వెంటనే ఓకే అందట.

# సిక్స్‌ప్యాక్ చరణ్

**'ముందు** ఫేస్‌ని సేల్ చేస్తా... ఆ తర్వాత ఫిజిక్ గురించి ఆలోచిస్తా... లోపల ఏముందో ఇప్పుడే చూపించను' ఇదీ 'మగధీర' సినిమా రిలీజ్ టైమ్‌లో రామ్‌చరణ్ ఇచ్చిన స్టేట్‌మెంట్. కానీ మగధీర సినిమాలో షర్ట్ విప్పి ఓ పాటలో కన్పించిన రామ్‌చరణ్, ఆ సినిమాలో దాదాపుగా తన ఫిజిక్ మొత్తాన్నీ బహిర్గతం చేసేశాడు. 'ఆరెంజ్' సినిమా కోసం షర్ట్ విప్పి, బనియన్‌తో కన్పించినా, రామ్‌చరణ్ ఫిజిక్ దాదాపుగా ఎక్స్‌పోజ్ అయిపోయిందనే చెప్పాలి. సిక్స్‌ప్యాక్ గురించి ప్రస్తావన వచ్చిన ప్రతిసారీ, అప్పుడే చూపించనన్న రామ్‌చరణ్ 'రచ్చ' సినిమా కోసం మాత్రం షర్ట్ విప్పి సిక్స్‌ప్యాక్ చూపించక తప్పదనుకున్నాడో ఏమో గానీ, ఒళ్ళొంచి కసరత్తులు చేసేశాడు. 'రచ్చ' సినిమాలో భీభత్సమైన యాక్షన్ ఎపిసోడ్స్ వున్నాయని ఆ మధ్య చెప్పిన రామ్‌చరణ్, అందుకు తగ్గట్టుగానే బాడీని బిల్డప్ చేశాడు. విదేశాల్లో ఈ మేరకు ఫిట్‌నెస్‌లో శిక్షణ కూడా తీసుకున్నాడు రామ్‌చరణ్. సో... 'రచ్చ' కోసం చరణ్ సిక్స్ ప్యాక్ ఫిజిక్ పెంచుకోక తప్ప లేదన్న మాట. మరి ఈ సిక్స్‌ప్యాక్ ఫీట్ చరణ్‌కి ఏ మేరకు వర్కవుట్ అవుతుందో తెలియాలంటే సినిమా విడుదలయ్యేదాకా వేచి చూడాల్సిందే.



# అట్నుంచి నరుక్కొస్తున్న గణేష్



**'తీన్‌మార్'** సినిమా తీయడం ఒక ఎత్తు అయితే, ఆ సినిమా ఆడియో ఫంక్షన్‌లో గణేష్‌బాబు చేసిన ఓవరాక్షన్ ఓ ఎత్తు. పవన్‌కళ్యాణ్‌ని పొగడ్డమే పనిగా పెట్టుకున్న గణేష్ ఆ ఫంక్షన్‌లో చేసిన హడావికి పవన్ కూడా నవ్వు ఆపుకోలేకపోయాడు. కళ్లలో నీళ్లు వచ్చేంతగా నవ్వించిన గణేష్ ఓవరాక్షన్‌కి అతని పెట్టుబడిదారుడైన బొత్స సత్యనారాయణ, గణేష్ ఇంత మంచి నటుడని అనుకోలేదని అనేశాడు. జీవితాంతం పవన్ పాద సేవ చేసుకుంటానని, అవసరమైతే అతని కోసం గొంతు కోసేసుకుంటానని చెప్పిన గణేష్ వెంటనే అతనితో గబ్బర్‌సింగ్ నిర్మించే అవకాశంకూడా పొందాడు. అయితే ఈ స్పీచ్ కారణంగా మెగా ముద్ర పడిపోతోందని గ్రహించిన గణేష్ దానిని వదలించుకునేందకు నందమూరి హీరోకి జై కొడుతున్నాడు. ఎన్టీఆర్‌తో వరుసగా రెండు సినిమాలు నిర్మించడానికి సన్నాహాలు చేసుకుని తాను 'అందరివాడి'నని అనిపించుకోవాలని చూస్తున్నాడు. పవన్ కళ్యాణ్ గురించి అంతగా పొగిడేసిన గణేష్ ఇప్పుడు ఎన్టీఆర్ గురించి మాట్లాడాల్సి వస్తే ఏం చేస్తాడనేది ఆసక్తిగా మారింది.

# త్రిష కోసం 'పావుకోటి' త్యాగం

**'పూలరంగడు'** సినిమాలో హీరోయిన్‌గా చేసేందుకు త్రిష అంగీకరించి ఉండి ఉంటే ఎలా ఉండేది? సునీల్ స్వర్గంలో తేలుతూ ఉండేవాడు. కానీ ఆ సినిమాలో సునీల్ సరసన నటించేందుకు త్రిష ఏకంగా రెండు కోట్లు డిమాండ్ చేయడంతో, త్రిష స్థానంలో ఇషను తీసుకున్నారు. నిజానికి త్రిషను తన సరసన నటింపజేసుకోవడానికి సునీల్ తన పారితోషికంలో కొంత కోత విధించుకోవడానికి కూడా సిద్ధపడాడదు. తన కోటి రూపాయల పారితోషికంలో ఓ పాతిక లక్షలు త్యాగం చేయడానికి ముందుకొచ్చాడు. దాంతో త్రిష ఒక సినిమాకు తీసుకునే పారితోషికం కోటి రూపాయలకు బదులుగా కోటి పాతిక లక్షలు చెల్లించేందుకు నిర్మాతలు అంగీకరించారు. అయితే రెండు కోట్లకు రెండు లక్షలు తక్కువైనా సునీల్‌కు జోడీగా నటించేది లేదంటూ త్రిష భీష్మించుకు కూర్చోవడంతో సునీల్‌కు నిరాశ తప్పలేదు. దాంతో ఇషా చావ్లాలోనే త్రిషాకృష్ణన్‌ను చూసుకుంటూ సంతృప్తి పడాల్సి వస్తోంది సునీల్‌కి.






# ఫ్లాపవ్వడం అతనికి మంచికేనంట

**'సెగ'** సినిమా ఫ్లాపవ్వడం నాని మంచికే' అనేవ్యాఖ్యానాలు పరిశ్రమ వర్గాల్లో వినిపిస్తున్నాయి. తను నటించిన సినిమా ఫ్లాపవ్వడం ఒక హీరోకిఎలా మంచి చేస్తుందనే అనుమానాలు కలగడం సహజం. అందుకు పరిశ్రమ వర్గాల నుంచి సమాధానం అందర్నీ విపరీతమైన ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. 'అష్టాచెమ్మా' సినిమాతో అనుకోకుండా హీరో అయిన నానికి ఆ తర్వాత 'రైడ్' రూపంలో రెండో హిట్ లభించింది. అయితే ఆ తర్వాత వరుసగా నాని నటించిన 'స్నేహితుడా', 'భీమిలి కబడ్డి జట్టు' సినిమాలు ఫ్లాపయ్యాయి. కానీ ఆ తర్వాత వచ్చిన 'అలా మొదలైంది' చిత్రం అనూహ్య రీతిలో ఘన విజయం సాధించింది. అంతకంటే ముఖ్యంగా రాజమౌళి సినిమాలో నటించే సువర్ణావకాశం 'ఈగ' రూపంలో నానిని వెతుక్కుంటూ వచ్చి వాలింది. దానికి తోడు కృష్ణవంశీ సినిమా ఛాన్స్ కూడా రావడంతో నాని సూపర్‌స్టార్‌లా ఫీలవ్వడం మొదలు పెట్టేశాడనీ, 'సెగ' కూడా హిట్టయి వుంటే... ఇక అతడ్ని పట్టుకోవడం కష్టమైపోయేదనీ... దానివల్ల ఇంకా బిగినింగ్‌లోనే ఉన్న అతని కెరీర్ సర్వనాశనమై ఉండేదని పరిశ్రమ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. 'మరక మంచిదే' అనే అడ్వర్టయిజ్‌మెంటులా... ఫ్లాప్ అవ్వడం మంచిదయ్యింది అని అందరూ అభిప్రాయపడేలా బిహేవ్ చేస్తున్న నాని, ఇకనైనా తన నడతను మార్చుకుంటాడో లేదో చూడాల్సిందే.



# ఇలియానా ట్విస్టుకు బన్నీ దారికొచ్చాడు

**జల్సాలో** హీరోయిన్‌గా చేసిన ఇలియానాని మళ్ళీ త్రివిక్రమ్ తాను బన్నీతో చేయబోయే చిత్రానికి తీసుకుందామనుకున్నాడు. అయితే ఆమె సినిమాలు వరసగా ఫెయిల్యూర్ అవటంతో అల్లు అర్జున్ ఆమె వద్దని రిజెక్టు చేసేసాడు. దాంతో ఇలియానాకు ఎక్కడో కాలింది. అయితే అప్పటికే ఆమెకు అడ్వాన్స్ ఇచ్చేసారు. ఆ అడ్వాన్స్ ఆమె తొక్కి పట్టింది. చాలా రోజులుగా ఈ జంటతో సినిమా ఉంటుందని ప్రచారం జరిగింది. ఇందునిమిత్తం ఇలియానాకు భారీ మొత్తంలో అడ్వాన్స్ చెల్లించారట. అయితే సినిమా ప్రారంభించడానికి కొంత ఆలస్యమైంది. ఈలోపు ఇలియానాకు బదులు శ్రుతిహాసన్ పేరు తెరపైకి వచ్చింది విషయం తెలిసి ఇలియానా తాను తీసుకున్న అడ్వాన్స్ తిరిగిఇవ్వనని స్పష్టం చేసిందట. తనకుతానుగా నటించను అనలేదు కాబట్టి అడ్వాన్స్ ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేయడంతో నిర్మాత తలపట్టుకున్నాడు. ఎందుకంటే అడ్వాన్స్ అంటూ ఇచ్చింది పారితోషకంలో సగమట. దీంతో బన్నీ ఈ విషయం తెలిసి ఆమెనే ఖాయం చేయమన్నాడట. అలా సర్దుబాటు ప్రయత్నంగా ఇలియానానే కన్‌ఫర్మ్ చేసుకున్నారని సమాచారం. ఇక ఇలియానా తెలుగులో కొత్త చిత్రం అంగీకరించక చాలా కాలం అవుతోంది. 'నేను నా రాక్షసి' ఫ్లాప్ తర్వాత ఆమెకున్న క్రేజ్ తగ్గిందని పరిశ్రమ వర్గాలు అంచనావేశాయి. అదే సమయంలో దర్శకుడు శంకర్ తీస్తున్న భారీ చిత్రంలో ఇలియానాకు అవకాశం వచ్చింది. గిట్టుబాటు కూడా బాగానే ఉండడంతో ఆ చిత్రానికి బల్క్ డేట్స్ ఇచ్చేసింది. పైగా శంకర్ సినిమా అంటే తెలుగులో కూడా రిలీజ్ అవుతుంది కాబట్టి సక్సెస్ అయితే తెలుగు మార్కెట్ పుంజుకుంటుందనేది ఆమె ఆలోచన. అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో సన్న నడుము నాజూకు సుందరి ఇలియానాను ఇప్పటికే ఖరారు చేశారు. అయితే వాస్తవానికి ఇలియానాతో చేయడం బన్నీకి ఇష్టం లేదట. కానీ త్రివిక్రమ్ సిద్ధం చేసుకున్న కథలో కథానాయిక పాత్రకు ఇలియానా మాత్రమే సూట్ అవుతుందని, ఆమెను తీసుకోవాలని త్రివిక్రమ్ పట్టుబట్టడంతో బన్నీ అంగీకరించక తప్పలేదు. హీరోయిన్లు మధ్య పోటీ విషయానికొస్తే ఇలియానా ఈ మధ్య చాలా వెనుక బడింది. ప్రేక్షకులకు ఆమె పాతబడిపోవడం ఒక కారణం. అయితే, ఆమె రెమ్యూనరేషన్ భారీగా ఉండటం కూడా మరో కారణం. తనకు అవకాశాలు మందగించడానికి ఇది కూడా ఓ కారణమని గమనించిన ఇలియా... తన రెమ్యునరేషన్ కొంత తగ్గించుకుందని ఫిల్మ్ నగర్ టాక్. అంతే కాకుండా బన్నీని మెప్పించడానికి తన బరువు కూడా తగ్గించుకుందట. ఈ విధంగా బన్నీ కోసం తన రెమ్యూనరేషన్ సైజుతో పాటు, తన బాడీ సైజుకూడా తగ్గించుకుంది గోవా సుందరి.



# ట్రిక్కులు ప్లే చేస్తున్న వర్మ

**రామ్‌గోపాల్‌వర్మ** తన సినిమాకు ఎన్నుకునే కథాంశం నుంచే వివాదం మొదలవుతుంది. గతంలో వర్మ చేసిన సినిమాలకు ఇలాంటి ట్రిక్ ప్లే చేసేవాడు కాదు. తన దగ్గర స్టఫ్ అయిపోయిందనో లేదో తన సినిమాలంటే ప్రేక్షకుల్లో క్రేజ్ తగ్గిపోయిందనో భావించిన వర్మ పబ్లిసిటీ కోసం కొత్త మార్గాలను ఎంచుకున్నాడు. ఈమధ్యకాలంలో చేసిన రక్తచరిత్ర, అప్పల్రాజు, ప్రస్తుతం చేస్తున్న బెజవాడ, హిందీలో నాట్ ఎ లవ్‌స్టోరీ చిత్రాలు ఆ కోవకు చెందినవే. యదార్థ సంఘటనలనే బేస్ చేసుకొని ఆ సినిమాకి కొన్ని కాంట్రవర్సీ వ్యాఖ్యలు చేసి వార్తల్లోకెక్కుతున్నాడు. నాట్ ఎ లవ్‌స్టోరీకి కేవలం అతను చేసిన కామెంట్స్ వల్లే క్రేజ్ వచ్చింది. 45 లక్షల్లో సినిమా పూర్తి చేసి 6 కోట్లు శాటిలైట్ బిజినెస్ చేశాడు. కేవలం ఆ సినిమాకి వచ్చిన క్రేజ్‌వల్లే అంత ఎమౌంట్ సంపాదించగలిగాడు. ఇప్పుడు బెజవాడకి కూడా అదే ఫార్ములా ఫాలో అవుతున్నాడు. 'బెజవాడ రౌడీలు టైటిల్‌ని బెజవాడగా మార్చినందుకు చాలామంది చాలా రకాలుగా అనుకుంటున్నారు. కానీ, కారణాలు అవి కాదు. దానికి కారణమేమిటో నా ఒక్కడికే తెలుసు. అదేమిటో ఎప్పటికీ చెప్పను' అంటూ ఆ సినిమాపై క్యూరియాసిటీ పెంచి, తద్వారా డబ్బులు దండుకోవాలని చూస్తున్నాడు. మరి తెలుగులో అతని ట్రిక్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో వేచి చూడాలి.



# చైతూ సినిమాకి సీక్వెల్...

**నాగచైతన్య-సమంతాలు** జంటగా గౌతమ్ మీనన్ దర్శకత్వంలో రూపొందిన ఏం మాయ చేసావె సినిమా ఎంత ఘనవిజయం సాధించిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తెలుగు, తమిళ భాషల్లో రూపొందిన ఈ సినిమా తమిళ వెర్షన్‌లో శింబు-త్రిషలు జంటగా నటించారు. త్వరలో ఈ బ్యూటిఫుల్ లవ్‌స్టోరీకి సీక్వెల్ తియ్యాలని దర్శకుడు గౌతమ్ మీనన్ సన్నాహాలు చేస్తున్నాడట. ఇప్పటికే ఈ సీక్వెల్‌కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ తుది దశకు చేరుకుందని తెలుస్తుంది. ఏ ఆర్ రెహ్మాన్ స్వర సారథ్యంలో రూపొందబోయే ఈ చిత్రంలో మళ్ళీ పాత జంటలే నటిస్తారో లేక కొత్త వారెవరయినా చేస్తారో అనేది ఇంకా తెలియాల్సి ఉంది.



# అల్లు అర్జున్ త్రివిక్రమ్‌ల మధ్య విభేదాలు ?

**అల్లు అర్జున్**, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఓ చిత్రం త్వరలో ప్రారంభం కానుందనే సంగతి తెలిసిందే. అయితే తాజాగా వినపడుతున్న దాన్ని బట్టి ఈ చిత్రం ఆగిపోయినట్లే అని తెలుస్తోంది. ఆస్ట్రేలియా రాగానే వెంటనే అల్లు అర్జున్.. దిల్ రాజు చిత్రంలో చేయనున్నాడని అన్నారు. దానికి కారణం కేవలం అల్లు అర్జున్‌కి స్క్రిప్టు నచ్చకపోవటమేనని, అందులో చెప్పిన మార్పులు త్రివిక్రమ్ చేయలేదని అందుకే అల్లు అర్జున్ కాదనుకుంటున్నాడని వినపడుతోంది. మరో ప్రక్క దీన్ని ఆసరాగా తీసుకుని దిల్ రాజు తన ప్రాజెక్టుని పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేస్తున్నాడు. జోష్ వంటి మెగా ఫ్లాప్ ఇచ్చిన వాసు వర్మ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కనుందట. మరో ప్రక్క త్రివిక్రమ్ కూడా ఈ ప్రాజెక్టుని ప్రక్కన పెట్టి మరో హీరోని ఒప్పించే ప్రయత్నాల్లో ఉన్నాడని చెప్పుకుంటున్నారు. అంతేగాక అల్లు అర్జున్ తాను ఇలా భుజం ఆపరేషన్ నిమిత్తం ఆస్ట్రేలియా వెళ్లిన సంగతి కేవలం మీడియా ద్వారానే తెలుసుకోవాల్సి వచ్చిందని త్రివిక్రమ్ బాధపడి తమ మధ్య దూరం గుర్తించి వెంటనే వేరే హీరోని ఎప్రోచ్ అయ్యాడని చెప్పుకుంటున్నారు.

# బద్రీనాథ్ స్కీమ్‌లోనే దూకుడు

**బన్నీ** చేసిన బద్రీనాథ్ చిత్రం ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నా మార్కెటింగ్ పరంగా ఎక్కువ థియేటర్స్ అనే స్కీమ్‌ని ఫాలో అయ్యి మొదటి వారంలో మాగ్జిమం లాగేసారు. ప్రస్తుతం దూకుడు దర్శక, నిర్మాతలు అదే ఫాలో అయ్యారని తెలుస్తోంది. ఎక్కువ థియేటర్స్‌లో దూకుడుని వేసి ఒక్కసారిగా దూకుడు మానియా తీసుకువచ్చి వారం లోపలే మొత్తం పెట్టుబడి లాగాలనే ఆలోచన చేశారు. అందుకు తగిన కసరత్తులు చేస్తున్నారు. డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్‌తో ఈ విషయమై చర్చించి ఎక్కడెక్కడి థియేటర్స్‌ని బుక్ చేసేసిన్నట్లు తెలుస్తోంది. మొదటివారం వచ్చే కలెక్షన్స్‌తో సేఫ్ జోన్‌లో పడిపోతే తర్వాత వచ్చేదంతా లాభాలవుతాయని, అప్పుడు వాటిలోంచి కొంత తీసి మళ్లీ పబ్లిసిటీ మీద ఖర్చు పెడుతూ సినిమాని ఓ రేంజ్‌లో నిలబెట్టవచ్చని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే సినిమా ఎంత ఖర్చు పెట్టి తీసినా అంతకు సమానంగా పబ్లిసిటీ మీద ఖర్చు పెట్టకపోతే ఇబ్బందుల్లో పడతామనేది పెద్ద సినిమాలు నిరూపిస్తున్న సత్యం. మొదటి వారం చూసిఆ తర్వాత డల్ అయిపోయిన సినిమాలు పూర్తిగా నష్టాల్లో పడిపోతున్నాయి. మొదటివారం నెగిటివ్ టాక్ వచ్చినా తట్టుకుని దాన్ని పబ్లిసిటీ ద్వారా కవర్ చేసి ముందుకెళితేనే బి, సి సెంటర్ల కలెక్షన్స్ నిలకడగా ఉంటున్నాయి. బద్రీనాథ్ అదే స్ట్రాటజీతో నష్టాలు పెద్దగా లేకుండా బయటపడింది. దూకుడు ఈ స్ట్రాటజీతో ఎక్కువ లాభాల్లోకి వెళ్ళాలని ఆలోచిస్తోంది.



# ది బిజినెస్ మ్యాన్ కథ ఇదే

**మహేష్,** పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'ద బిజినెస్‌మ్యాన్'. ఈ సినిమా కథ గతంలో సూర్య కోసం వర్మ వండించిన వంటకమేనని తెలుస్తోంది. ఈ కథ ఏమిటంటే... ఇందులో బిజినెస్‌మ్యాన్ చేసే బిజినెస్ ఏంటో తెలుసా... నేరాలు! 2010 నాటికి భారతదేశంలో మాఫియా గ్యాంగుల కార్యకలాపాలు దాదాపు లేకుండాపోయాయి. దీనికి కారణం.. దావూద్ ఇబ్రహీం ముఠా పాకిస్తాన్‌కి వెళ్లిపోవడం, చోటా షకీల్ పూర్తిగా నిస్తేజంగా మారడం, చోటా రాజన్ వివిధ ప్రభుత్వ సంస్థలకు సహకరిస్తుండటం, అరుణ్ గోవిల్ రాజకీయాల్లోకి రావడం, అబూ సలేమ్ జైలుపాలు కావడం. అండర్ వరల్డ్ కార్యకలాపాలను అరికట్టడంలో విజయం సాధించిన ముంబై పోలీసులు తమ ఎన్ కౌంటర్ స్క్వాడ్ బృందాల్ని సైతం తొలగించేశాయి. ఈ విషయాలనన్నింటినీ దక్షిణాదికి చెందిన ఒక వ్యాపారి జాగ్రత్తగా పరిశీలిస్తూ వచ్చాడు. దేశవ్యాప్తంగా ఎంతోమంది వ్యాపారుల మాదిరిగానే ముంబైకి వచ్చిన అతను వారిలాగా కాకుండా 'నేరాల్ని' వ్యాపారంగా ఎంచుకున్నాడు. సులువైన మార్గాల్లో ఎలా సంపాదించాలో తెలుసుకోవడంతో పాటు ముంబైని ఏలిన హాజీ మస్తాన్, వర్ధా భాయ్, కరీం లాలా, దావూద్ ఇబ్రహీం, చోటా రాజన్ వంటి మాఫియా లీడర్లు సాధించిన విజయాలను సునిశితంగా అధ్యయనం చేసిన అతను ముంబైలోనే అతిపెద్ద గ్యాంగ్‌స్టర్‌గా మారాలనుకుంటాడు. తప్పొప్పులపై, మంచి చెడులపై అతనికి నమ్మకాలు లేవు. ఒప్పందాలతోటే ఈ ప్రపంచంలోని అందరూ బతుకుతుంటారని అతను నమ్ముతాడు. ఆ ఒప్పందం భార్యాభర్తల మధ్య కావచ్చు; బాబాలు, భక్తుల మధ్య కావచ్చు. నేరం కూడా ఇతర వ్యాపారం లాంటిదేనని అతను భావిస్తాడు. అలాంటి గ్యాంగ్‌స్టర్ కథే 'ద బిజినెస్ మ్యాన్', రామ్ గోపాల్ వర్మ తీసిన 'కంపెనీ'లోని గ్యాంగ్‌స్టర్ల మధ్య పోరాటాలు, పూరి రూపొందించిన 'పోకిరి'లోని వినోదం... రెండూ ఈ సినిమాలో కనిపిస్తాయన్నమాట !




# లారెన్స్‌ను నాగ్ ఏంచేసాడు ?

**మాస్** సినిమా ద్వారా లారెన్స్‌ని దర్శకుడుగా పరిచయం చేసిన నాగార్జున ఇపుడు ఆ లారెన్స్ అంటేనే అంతెత్తున లేస్తున్నాడని ఫిలిం నగర్‌లో హాట్‌హాట్‌గా చర్చించుకుంటున్నారు. సడన్‌గా నాగార్జునకు లారెన్స్ పై ఇంత కోపం ఎందుకొచ్చిందా అని తరచి చూస్తే దీనికి కారణం నాగార్జున క్లోజ్ ఫ్రెండ్ అనుష్క అని తెలిసింది. ఇంతకీ అసలు సంగతి ఏంటంటే... అనుష్కని లారెన్స్ తాను దర్శకత్వం వహించిన కాంచన సినిమా కోసం సంప్రదించాడట. ఆ ఆఫర్‌ని అనుష్క తిరస్కరించడంతో లారెన్స్ దాన్ని మనసులో పెట్టుకుని తాను ప్రభాస్‌తో తెరకెక్కిస్తున్న అనుష్కని నానా ఇబ్బందులు పెట్టడం మొదలు పెట్టాడట. దీంతో ఈ టార్చర్‌ని భరించలేక ఆ సినిమా నుండి అనుష్క బయటికి వచ్చేసిందట. అనుష్కని లారెన్స్ ఇబ్బందులకు గురిచేసిన విషయం ఆ నోటా ఆ నోటా నాగ్ చెవిన పడిందట. దీంతో రెచ్చిపోయిన నాగార్జున లారెన్స్‌ని ఇంటికి పిలిచి గట్టిగా వార్నింగ్ ఇచ్చాడట. కొంతమందైతే అక్కడ లారెన్స్‌పై మ్యాన్ హ్యాండిలింగ్ కూడా జరిగిందని అనుకుంటున్నారు. పాపం లారెన్స్‌కు ఎన్ని కష్టాలు వచ్చాయో...

# క్లైమాక్స్‌కు చేరిన త్రిష కెరీర్

**ఏ** హీరోయిన్‌కైనా బాలీవుడ్‌లో ఛాన్స్ వస్తే ఎదుగుతున్నట్లు, భోజపురిలో ఆఫర్ వస్తే కెరీర్ చివరి దశకు వచ్చినట్లు అని సినీ పండితులు చెప్తూంటారు. బాలీవుడ్‌లో సెట్ కాలేక వెనక్కి వచ్చిన త్రిషకు తాజాగా భోజపురి నుంచి వరుసగా ఆఫర్స్ వస్తున్నాయట. మంచి రెమ్యునేషన్స్ అక్కడివారు ఆఫర్ చేస్తున్నట్లు వినికిడి. గతంలో ఇక్కడ ఫేడవుట్ అయిన ఫిగర్లు నగ్మా, రంభా అక్కడికెళ్ళి ఒక ఊపు ఊపారు. దాంతో అక్కడ దర్శక, నిర్మాతల చూపు ఎప్పుడూ ఇక్కడే ఉంటుంది. తమకు పనికొచ్చే మాల్ ఏదన్నా ఉందేమోనని ఎప్పుడూ సెర్చ్ చేస్తూంటారు. అలా వెతుకుతున్న వారికి కెరీర్ కుంగిపోతూ కనిపించిన త్రిష కనిపించింది. తెలుగులో వెంకటేష్ సరసన బాడీగార్డు రీమేక్‌లో తప్ప ఆఫర్స్ లేని ఆమెను ఆదుకుని తమ భోజపురికి వన్నె తెద్దామని ఫిక్సయ్యారు. అయితే త్రిష మాత్రం ఆఫర్స్ అయితే వస్తున్నాయి కానీ నేనంత ఖాళీగా లేను.. రీసెంట్‌గా కన్నడంలో దర్శన్ సినిమాలో హీరోయిన్‌గా కమిటయ్యాను కూడా అంటోంది. కన్నడంకి వెళ్తోందంటే అర్ధం తెలుగు, తమిళ తంబీలకు ఆమె కిక్కు ఇవ్వలేకపోతోందనే కదా. అయినా యంగ్ హీరోలెవరూ ఆమెను తమ ప్రక్కన నటించటానికి ఒప్పుకోవటం ఏదు. అదో పెద్ద సమస్య.



# బాబాయ్‌ని కాపీ కొడుతున్న అబ్బాయ్



**వరస** ఫ్లాపుల్లో ఉన్న బాలకృష్ణను సింహా సినిమా గట్టెక్కించింది. ఆ చిత్రంలో మీసకట్టు, గెటప్ ఇప్పుడు తారకరత్న కాపీ కొడుతున్నాడు. అతని తాజా చిత్రం నందీశ్వరుడు కోసం బాలకృష్ణలా స్టిల్స్ ఇచ్చి ఎట్రాక్ట్ చేయాలనుకున్నాడు. బాలకృష్ణతో అనుకున్న టైటిల్ నందీశ్వరుడుని తీసుకోవటమే కాక ఇలా గెటప్‌ని కూడా కాపీ కొట్టాలనుకోవటం చాలా చీప్ అంటున్నారు. ఇక ఈ చిత్రానికి దర్శకుడు అంజి శ్రీను. ఆగస్టు 25న రామానాయుడు స్టూడియోలో లాంచ్ అయ్యింది. ఇక మిగతా నటీనటవర్గం వివరాలు ఇంకా ఫైనల్ కాలేదు. అయితే ఈ చిత్రంలో మరో కీలకపాత్ర జగపతిబాబు చేసే అవకాశముందని తెలుస్తోంది. ఇక తారకరత్నతో తలపెట్టిన ప్రజాపతి చిత్రం ఏమైందో తెలియదు. దాదాపు ఆగిపోయినట్లే తెలుస్తోంది. చేతిలో ఏ సినిమా లేని జగపతిబాబు ఈ తారకరత్నకు తోడు వచ్చి ఏం సాయిం చేస్తాడంటున్నారు. తనవరకే ఓపెనింగ్స్ తెచ్చుకోలేని జగపతిబాబు మరో డిజాస్టర్ హీరోతో మల్టీస్టారర్ బిల్డప్‌తో సినిమా చేసినా ఏం ఒరుగుతుంది అంటున్నారు. చక్కగా అమరావతిలో చేసినట్లు తారకరత్న అలాగే విలన్‌గా కంటిన్యూ అవటమే మేలు అంటున్నారు. ఇలా తన బాబాయ్ టైటిల్, గెటప్ తీసుకుని ఏం చేస్తాడని వినపడుతోంది.

# నాగార్జునతో 'బృందావనం' వంశీ



**నాగార్జునతో** 'కేడీ', నాగచైతన్యతో 'దడ' వంటి ఫ్లాపుల్ని చవిచూసిన నిర్మాత శివప్రసాద్ రెడ్డి. నాగార్జునకి అత్యంత సన్నిహితుడైన శివప్రసాద్‌రెడ్డి, వరుసగా వచ్చిన ఫ్లాపుల్ని పక్కన పెట్టి, కామాక్షి బ్యానర్‌పై వరుసగా నాగార్జునతోనూ, నాగచైతన్యతోనూ చకచకా సినిమాలు తీసే పనిలో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం నాగార్జునతో ఓ సినిమాకి రంగం సిద్ధం చేస్తోన్న శివప్రసాద్‌రెడ్డి, దర్శకుడు పైడిపల్లి వంశీ చెప్పిన స్క్రిప్ట్ పట్ల చాలా ఇంప్రెస్ అయ్యాడట. అయితే అది నాగార్జునతోనా? నాగచైతన్యతోనా? అన్న విషయం ఇంకా స్పష్టం కాలేదు. నాగచైతన్యతో 'బెజవాడ రౌడీలు', ఆటోనగర్ సూర్య సినిమాలతో బిజీగా ఉన్న నేపథ్యంలో పైడిపల్లి వంశీ దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయడం దాదాపు ఖాయమేనన్నది ఇన్‌సైడ్ సోర్సెస్ కథనం. ఈ వార్తల్లో నిజానిజాలెంతో గానీ, 'బృందావనం' తర్వాత చేస్తున్న సినిమా కావడంతో నాగార్జునతో పైడిపల్లి వంశీ... అంటూ వస్తోన్న గాసిప్ పట్ల అక్కినేని ఫ్యాన్స్ మాత్రం సంబరాలు చేసుకుంటున్నారు.



# త్రివిక్రమ్‌ను దెబ్బకొట్టే పనిలో దిల్‌రాజు

**త్రివిక్రమ్** శ్రీనివాస్ దర్శకత్వంలో త్వరలో అల్లు అర్జున్ హీరోగా ఓ సినిమా ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడా ప్రాజెక్టుని ఆపుచేయించి ఆ ప్లేసులో తను వాసు వర్మ దర్శకత్వంలో నిర్మించే సినిమా చేయాలని దిల్ రాజు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. అందుకు తగినట్లుగానే త్రివిక్రమ్ నేరేట్ చేసిన స్క్రిప్టు అల్లు అర్జున్‌కి నచ్చటం లేదని తెలుస్తోంది. దాంతో స్క్రిప్టులో మార్పులు చేయమని పురమాయించాడని చెప్తున్నారు. ఖలేజా ఫ్లాప్‌తో త్రివిక్రమ్ ఇప్పుడెవరికీ నచ్చటం లేదు. అంతకుముందు త్రివిక్రమ్ పెన్‌లో మ్యాజిక్ ఉందని తమను డైరెక్ట్ చేయమని కబుర్లు పంపుతున్న వాళ్ళే ఇప్పుడు మొహం చాటేస్తున్నారు. ఇక ఈ అవకాశాన్ని దిల్ రాజు తనకు అనుకూలంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. వాసు వర్మచేత రెడీ చేయించిన స్క్రిప్టుని అల్లు అర్జున్‌కి పంపి చదివించాడు. అంతేగాక వెంటనే అల్లు అర్జున్ చెప్పిన మార్పులు చేయించి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ బన్నీ డేట్స్ కోసం తిరుగుతున్నాడు. మరో ప్రక్క అల్లు అర్జున్‌ని దిల్‌రాజు తన ఆర్య ద్వారా సూపర్ హిట్ ఇచ్చి నిలబెట్టడంతో అతను కూడా మాట కాదనలేని సిట్యువేషన్‌లో ఉన్నాడు. కాబట్టి అల్లు అర్జున్ త్రివిక్రమ్ ప్రాజెక్టు కాన్సిల్ చేయించి వెంటనే దిల్‌రాజు సినిమా ప్రారంభించినా ఆశ్చర్యం లేదంటున్నారు.



# ఇలియానా... ఐరనా...

అల్లు అర్జున్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో డివివి దానయ్య ఓ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ఇలియానా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాకి 'హనీ' అనే టైటిల్‌ని కూడా రిజిష్టర్ చేశారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఇందులో హీరోయిన్‌గా ఇలియానాను తీసుకోవాలా వద్దా అనే డిస్కషన్స్ చాలా రోజులు జరిగిన విషయం తెలిసిందే. ఒక దశలో సమంత ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించబోతోందని వార్తలు కూడా వచ్చాయి. నిజానికి ఇలియానాతో ఎట్టి పరిస్థితుల్లో త్రివిక్రమ్ సినిమా వదులుకో కూడదని డిసైడ్ అయి తన పారితోషికంలో భారీగా డిస్కౌంట్ ఇచ్చింది. దీంతో హ్యాపీగా ఫీల్ అయిన దర్శక నిర్మాతలు బన్నీని కన్విన్స్ చేసి ఇలియానాను ఓకే చేశారు. ఈ మధ్యకాలంలో ఐరన్‌లెగ్ అయిపోయిన ఇలియానా ఈ సినిమాని ఏం చేస్తుందోనని అల్లు అర్జున్ కంగారుపడుతున్నాడట.



# నాగబాబు కూతురికి క్లాస్ పీకిన చిరంజీవి



**నాగబాబు** కూతురికి చిరంజీవి గట్టిగా క్లాస్ పీకి వార్నింగ్ ఇచ్చాడంటూ ఫిల్మ్ సర్కిల్స్‌లో వినపడుతోంది. దానికి కారణం నాగబాబు తన కూతురుని వెంటేసుకుని ఇటీవల ఓ పార్టీకి హాజరవటమే. కాజల్ కూడా హాజరైన ఆ ఫంక్షన్‌లో నాగబాబు కూతురు కాస్త పొట్టి డ్రస్‌లు వేసుకుని మోడ్రన్‌గా తయారై వచ్చింది. అది ఈనాటి యూత్‌కి కొత్త కాకపోయినా మీడియాకు మంచి మేత దొరికినట్లుగా వరస పెట్టి ఆమె ఫోటోలు తీసేస్తూండటంతో నాగబాబు కాస్త ఇబ్బందిగా ఫీలయ్యాడు. అంతేగాక తెల్లారేసరికి నెట్‌లో ఎక్కడ చూసినా ఆమె ఫోటోలే కనిపించాయి. దాంతో చిరంజీవి ఆమెను పిలిచి ఇలా ఎప్పుడూ చేయవద్దని తమ కుటుంబం నుంచి వస్తున్న వారిపై అందరి దృష్టి ఉంటుందని చెప్పాడట. అంతేగాక బయట చాలా జాగ్రత్తగా ఉండమని, తండ్రిని నవ్వులు పాలు చేయవద్దని తన తమ్ముని మీద ప్రేమతో ఆమెకు వార్నింగ్ తరహా క్లాసు పీకాడట. అయితే తన పెదనాన్న కు ఎదురు చెప్పక ఆమె సైలెంట్‌గా బయటకు వచ్చి తన తండ్రితో ఫంక్షన్‌కి వెళ్ళినందుకు తనను తాను తిట్టుకుందిట. ఏదేమైనా సెలబ్రెటీల పిల్లలు అంటే మీడియాకు ఆసక్తే కదా. వాళ్ళే కాస్త జాగ్రత్తగా తమ ఇమేజ్‌ని తాము బయట ప్రపంచానికి ఎలా చూపించాలనుకుంటున్నామో ప్లాన్ చేసుకుని దానికి తగినట్లు బిహేవ్ చేయాలి.



## హీరోయిన్స్‌కు వార్నింగ్స్ ఇస్తున్న మహేష్ భార్య

**మహేష్‌బాబు** భార్య నమ్రత తన భర్తతో కలిసి నటిస్తున్న హీరోయిన్‌లను ఓ కంట కనిపెడుతూ ఉంటుందని సమాచారం. వారు ఏ మాత్రం లిమిట్ దాటి తన భర్త మహేష్ దగ్గర బిహేవ్ చేసినా వాళ్లకి డెడ్లీ వార్నింగ్ ఇస్తుందని వినికిడి. గతంలో త్రిష, రీసెంట్‌గా సమంత ఈ వార్నింగ్‌లను ఎదుర్కొన్న వారి జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. తాజాగా నమ్రత దృష్టి పార్వతి మెల్టన్‌పై పడిందట...దూకుడు చిత్రం కోసం రామోజీఫిల్మ్ సిటీలో మహేష్, పార్వతిలతో ఓ ఐటమ్ సాంగ్ చిత్రీకరించారు. ఈ పాట పుణ్యమా అని ఎక్కడ తన భర్తని పార్వతి బుట్టలో పడేసుకుంటుందోనని నమ్రత తెగ టెన్షన్ ఫీలవుతోందట. గతంలో మహేష్ అనుష్క జంటగా నటించిన ఖలేజా షూటింగ్ టైమ్‌లో తను కూడా పాల్గొన్నదని సమాచారం. అందుకే ఇప్పుడుకూడా తన భర్తతో పాటే షూటింగ్ లొకేషన్స్‌లో నమ్రత ఉంటోందని సమాచారం. రీసెంట్‌గా దూకుడు ఆడియో ఫంక్షన్‌లో హీరోయిన్ సమంత హీరోకి దూరంగా కూర్చొన్నదని సమాచారం. కానీ నమ్రత సంగతి తెలిసిన పార్వతి మాత్రం మహేష్ బాబుతో క్లోజ్‌గా ఉండకుండా, బుద్ధిగా తన పని తాను చేసుకుని పోతోందని సమాచారం.

## శ్రద్ధాదాస్‌కు మరో షాక్



**వరుణ్ సందేశ్‌తో** విడిపోయిన శ్రద్ధాదాస్‌కు ఊహించని విధంగా మరో దెబ్బ తగిలింది. ఓకే అవుతాయనుకున్న మరో రెండు ప్రాజెక్టులు సైతం ఆమె చేతినుంచి జారిపోయే పరిస్థితి కనపడుతోంది. దానికి కారణం ముగ్గురు సినిమా ఫ్లాప్ అయ్యి దారుణంగా దెబ్బ కొట్టటమేనంటోంది. అసలే కెరీర్లో సరైన హిట్ లేక అల్లాడుతున్న ఆమెకు ఈ సినిమా మళ్లీ లైఫ్ ఇస్తుందని ఆశ పెట్టుకుంది. అంతేగాక అందులో నటించిన నవదీప్ సైతం ఆమెకు తాను వెనుక ఉన్నానని హామీ ఇచ్చాడు. అయితే సినిమా పోవటం, నవదీప్ వెంటనే ఓ టీవీ షోకు వ్యాఖ్యాతగా వెళ్లిపోవటం ఆమెను కలవరపరుస్తున్నాయి. శ్రద్ధాదాస్ తాను ఎంత శ్రద్ధ పెట్టి చేసినా వర్కవుట్ కావటం లేదని భావిస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి మెయిన్ హీరోయిన్ కావాలనుకున్న తన కోరిక తీరకపోగా ఇప్పుడు వస్తున్న సెకండ్ హీరోయిన్ లాంటి వేషాలకు కూడా ముప్పుతెచ్చే పరిస్థితిని ఈ 'ముగ్గురు' తెచ్చి పెట్టింది. మరో ప్రక్క వరుణ్ సందేశ్ హ్యాండ్ ఇవ్వటం కూడా ఆమెను బాధల్లో పడేసింది. తను నటించి సినిమాలు గురించి చెప్పాలంటే వరుసగా ఫ్లాప్ సినిమాల లిస్ట్ చదివినట్లు అవుతోందని ఆమె వాపోతోంది. 'టార్గెట్' మొదలుకుని 'అధినేత' వంటి అనేక చిత్రాల్లో ఆమె నటించింది. 'సిద్ధు ఫ్రమ్ సికాకుళం', 'ఆర్య 2' వంటి చిత్రాలు మాత్రమే ఆమెకు గుర్తింపు నిచ్చాయి. కానీ ఆమెను మెయిన్ స్ట్రీమ్‌లో నిలబెట్టలేక [illegible]యాయి.



## డేంజర్ జోన్‌లోకి వెళుతున్న ఎన్టీఆర్

**ఎన్టీఆర్** మళ్లీ ప్రమాదం అంచులకి చేరుకుంటున్నాడు. గతంలో విపరీతంగా ఒళ్లుచేసి హీరో ఫీచర్స్ కోల్పోయిన ఎన్టీఆర్‌కి రాజమౌళి బ్రెయిన్ వాష్‌తో బుద్ధొచ్చింది. రాఖీలో దారుణంగా కనిపించిన వాడల్లా, లైపో చేయించుకుని యమదొంగలో స్లిమ్‌గా కనిపించాడు. కంత్రిలో ఇంకా కొవ్వు కరిగించేసుకుని అల్ట్రా స్లిమ్ అయిపోయాడు. అయితే మళ్లీ ఇటీవల ఎన్టీఆర్ బరువు పెరుగుతున్నాడు. శక్తి సినిమాలో రుద్ర పాత్రలోనే ఎన్టీఆర్ తిరిగి పూర్వ దశకి చేరుకుంటున్న ఛాయలు కనిపించాయి. ఇక ఊసరవెల్లి సినిమా స్టిల్స్ చూస్తుంటే మళ్లీ డేంజర్ జోన్‌లోకి వెళుతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది. ఎప్పుడంటే అప్పుడు లైపో చేయించుకోవడం ప్రమాదకరం కాబట్టి ఈసారి పరిస్థితి పూర్తిగా కంట్రోల్ తప్పకముందే ఎన్టీఆర్ కంట్రోల్‌కి వచ్చేస్తే బాగుంటుంది. లేదంటే ఈసారి ఎన్టీఆర్‌ని రాజమౌళి కూడా ఏం చేయలేడు... అసలు ఎన్టీఆర్ ఎందుకు అంత బరువు పెరుగుతున్నాడు అంటే...? ఊసరవెల్లి రంగులు మారినట్టు తనకూడా సినిమాకు తగ్గట్టు ఉండాలన్న సినిమా కోసమే బరువు పెరిగారంటున్నారు సన్నిహితులు.



## మెగా పవన్ స్టార్ల మధ్య రాజీకి నాగబాబు రెడీ



**ప్రజారాజ్యం** పార్టీ పెట్టిన కొత్తలో అన్నయ్య చిరంజీవికి తోడు నీడగా ఉంటూ తన దూకుడుతనంతో పీఆర్పీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన పవన్ కళ్యాణ్ ఆ తర్వాత జరిగిన పరిణామాలతో మెగాస్టార్‌తో అంటిముట్టినట్టి ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గ్యాప్ బాగా పెరిగి ఇద్దరి మధ్య మాటలు లేవని ఫిల్మ్‌నగర్ టాక్. అయితే ఇప్పుడు ఈ ఇద్దరి మధ్య రాజీకుదర్చేందుకు మెగా సోదరుడు నాగబాబు ప్రయత్నాలు మొదలు పెట్టాడని తెలుస్తోంది. మెగాస్టార్, పవర్ స్టార్ మధ్య మనస్పర్థలు రావడానికి కారణం ఏమిటంటే... చిరంజీవి నిలకడలేనితనం, ప్రజారాజ్యం పార్టీని సరిగా నడపకపోగా, అల్లు అరవింద్ జోక్యం కారణంగా పార్టీలో అనేక సమస్యలు ఏర్పడినా బావమరిదిని మందలించక పోవడం, చివరకు పార్టీ నాయకులే సహనం నశించి తమంతట తాముగా బయటకు వెళ్లిపోయేలా చిరంజీవి ప్రవర్తన ఉండటం. కుటుంబ విషయాలను సరిగా పట్టించుకోకపోవడం. ఒకప్పుడు కాంగ్రెస్‌ను బండ బూతులు తిట్టి.... ఇప్పుడు సిగ్గు విడిచి అదే పార్టీలో విలీనం కావడం లాంటి పరిణామాలు... నిక్కచ్చిగా ఉండే పవన్ కళ్యాణ్‌కు అస్సలు నచ్చలేదు. ఈ కారణంగానే పవన్ కళ్యాణ్ చిరంజీవికి దూరంగా ఉంటున్నాడు. చిరు, పవన్ మధ్య విబేధాలు గురించి ఇప్పటికే మీడియా కోడై కూస్తోంది. ఈ నేపథ్యంలో మళ్లీ వీళ్లని కలపకపోతే మెగా పరువు రోడ్డెక్కే ప్రమాదం ఉన్నందున నాగబాబు స్వయంగా చొరవ తీసుకుని వీళ్లని కలపడానికి ప్రయత్నాలు చేస్తున్నాడట... ఇది ఎంత వరకు ఫలిస్తుందో..



## శ్రీజ రెండోపెళ్లిపై మెగా జోస్యం?



**మెగాస్టార్** చిరంజీవి కూతురు శ్రీజకు రెండో పెళ్లి వద్దని జ్యోతిష్కులు సలహాలు ఇస్తున్నట్లు ఓ వెబ్‌సైట్ రాసింది. మెగాస్టార్ సన్నిహితులు ఆ విషయం చెప్పారంటూ హింట్ కూడా యిచ్చారు. శిరీష్ భరద్వాజ్‌తో విడాకుల తర్వాత శ్రీజకు రెండో పెళ్లి చేస్తారనే ప్రచారం జరిగింది. అయితే, జ్యోతిష్యులు అందుకు వ్యతిరేకంగా సలహాలు ఇస్తున్నట్లు ఆ వెబ్‌సైట్ కథనం. ఆ వెబ్‌సైట్ కథనం ప్రకారం శ్రీజ ఇంట్లో ఉంటే రాజకీయాల్లోనూ, ఇతర రంగాల్లోనూ చిరంజీవికి అన్ని విధాలా కలిసి వస్తుందట. అందుకని శ్రీజకు రెండో వివాహం వద్దని అంటున్నారట. చిరంజీవి కూడా శ్రీజకు రెండో పెళ్లి చేయకుండా ఇంట్లోనే పెట్టుకుందామని భావిస్తున్నారట. ఏమైనా, ఇటువంటి వార్తలను నమ్మడానికి ఎంత వరకు వీలుందనేది ఆలోచించాల్సిన విషయమే.

# సూపర్ స్టార్ కృష్ణకు సిల్క్‌స్మితకు సంబంధం ఉందా...?



**దక్షిణాది** అందాల తార సిల్క్ స్మిత జీవితం ఆధారంగా నిర్మించిన డర్టీ పిక్చర్ సినిమా వెనుక కథ చాలానే ఉందని అంటున్నారు. సిల్క్ స్మితగా ఈ సినిమాలో విద్యాబాలన్ నటిస్తోంది. సిల్క్ స్మిత పోలికలు ఏ మాత్రం ఆమెకు లేవు. సిల్క్ స్మిత కళ్లలో చూపించే మత్తును విద్యాబాలన్ ఓ కోశానా చూపించలేదని ట్రయలర్స్, పోస్టర్లు చూస్తుంటే అర్థమవుతోంది. అంగాంగ ప్రదర్శన మాత్రం బాగానే చేసినట్లుంది. ఈ సినిమాను నిర్మించడంలో ఏక్తా కపూర్‌కు దురుద్దేశం ఉందనే వాదన వినిపిస్తోంది. దక్షిణాది సినిమాల్లో తన అందాలను ఆరబోసి యువతను మత్తులో ముంచిన సిల్క్ స్మిత అకాలంగా మృత్యువాత పడింది. ఆమె మరణం అప్పట్లో ఒక షాక్. అయితే ఆ మరణం వెనుక రహస్యం ఏమిటనేది ఇప్పటికీ తేలలేదు. సిల్క్ స్మిత జీవితానికి డర్టీ పిక్చర్‌లో ఏ మాత్రం న్యాయం చేయలేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ సినిమా కోసం సిల్క్ స్మిత వ్యక్తిగత జీవితంపై ఏవిధమైన పరిశోధనలు చేశారో, ఏ మేరకు వాస్తవాలను సినిమాలో చూపిస్తారో అర్థం కావడం లేదు. కానీ సినిమా మాత్రం విపరీతమైన ఆసక్తి కలిగిస్తోంది. దక్షిణాది హీరోలను అప్రతిష్టపాలు చేసే ప్రణాళిక డర్టీ పిక్చర్ చిత్ర నిర్మాణంలో ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దక్షిణాదికి చెందిన ఓ సూపర్ స్టార్ సిల్క్ స్మితతో వ్యక్తిగత సంబంధాలు పెట్టుకున్నట్లు సినిమాలో చూపించినట్లు ఊహాగానాలు చెలరేగుతున్నాయి. ఆ హీరోగా డర్టీ పిక్చర్‌లో నసీరుద్దీన్ షా నటించాడట. ఇద్దరు హీరోలను టార్గెట్ చేసుకుని ఈ సినిమా రూపొందించినట్లు చెబుతున్నారు. సూపర్ స్టార్‌కీ సిల్క్ స్మితకీ సంబంధం ఉందని, అదే నసీరుద్దీన్ పాత్ర ద్వారా చూపెడుతున్నారని బాలీవుడ్‌లో రూపొందుతున్న డర్టీ పిక్చర్‌లో చెప్తున్నారు. అయితే ఆ సూపర్ స్టార్ ఎవరన్నది మాత్రం తేల్చలేదు. రజనీకాంత్ లేదా కృష్ణ సూపర్ స్టార్స్‌గా సౌత్‌లో వెలిగారు. దాంతో ఆ పాత్రలో ఎవరని చూపబోతున్నారనేది సస్పెన్స్‌గా మిగిలింది. ఈ నేపథ్యంలో ఓ వర్గం కృష్ణే అని తేల్చేసి ప్రచారం ప్రారంభించారు. సిల్క్ స్మితకీ, కృష్ణకీ మధ్య సెక్స్ సీక్రెట్ ఉందని మీడియాలోనూ రూమర్స్ స్టార్టయ్యాయి.

ఈ సినిమాపై ఇప్పటికే తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు అగ్గి మీద గుగ్గిలమవు తున్నారు. విడుదలకు ముందే వివాదా లకు తెర తీసిన ఈ డర్టీ పిక్చర్ విడుదలైన తర్వాత ఎన్ని వివాదాలకు కారణమవుతుం దో చెప్పలేం. సిల్క్ స్మిత జీవితాన్ని చిత్రించే విషయాన్ని పక్కన పెట్టి దక్షిణాది హీరోల ను అప్రతిష్ట పాలు చేసే కోణం ఈ సినిమా లో ప్రధానంగా మారిందని అంటున్నారు.

చూద్దాం ఏమౌతుందో....!



# శ్రీరామరాజ్యం అయ్యో రామ అనిపించేదు కదా...!

**బాలయ్య** రాముడి పాత్రలో బాపు దర్శకత్వంలో శ్రీరామరాజ్యం అనే పౌరాణిక నేపథ్యం ఉన్న సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎన్టీఆర్‌ను పోలిన రాముడి పాత్రలో బాలయ్య అభిమానులను అలరించేందుకు సిద్ధం అవుతున్నాడు. అయితే ఈ సినిమాపై అభిమానులు ఓ వైపు సంతోషం వ్యక్తం చేస్తూనే.. మరో వైపు ఆందోళన కూడా చెందుతున్నారు. ఇందుకు కారణం బాలయ్య హీరోగా గతంలో వచ్చిన భక్తిరస చిత్రాలు బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టడమే. బాలయ్య హీరోగా అప్పట్లో వచ్చిన శ్రీకృష్ణార్జున విజయం. పాండురంగడు సినిమాలు ఫ్లాపులుగా నిలిచి నిరాశ పరిచాయి. ఈ రెండు సినిమాలు సింగీతం శ్రీనివాస్, రాఘువేంద్రరావు లాంటి పెద్ద డైరెక్టర్ల చేతిలో నుంచి వచ్చినవే. ఈ సినిమాలు పరాజయం పాలవ డానికి డైరెక్షన్ లోపమా? లేక బాలయ్య ఆ పాత్రలకు సెట్ కాలేదా? అనంటే రెండు రకాలుగా మిక్స్ టాక్ వినిపిస్తోంది. చాలా రోజుల తర్వాత బాలయ్య మళ్లీ రాముడి అవతారంలో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. తండ్రి ఎన్టీఆర్ వారసత్వంగా ఇందులో తను చేస్తున్న పాత్రను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడు బాలయ్య. ఈ నేపథ్యంలో ఈ సినిమా ఫ్లాపయితే మాత్రం బాలయ్యకు బ్యాడ్ నేమ్ తప్పదు. అందుకే ఈ సినిమా పెద్ద హిట్ కావడం మాట అటుంచి... అయ్యో రామ అనే విధంగా మాత్రం ఉండకూడదని అభిమానులు కోరుకుంటున్నారు. శ్రీరామరాజ్యం బాలయ్యకు ఎలాంటి పేరు తెస్తుందోమరి.



# కాజల్‌కు సవితి పోరు



**టాలీవుడ్** టాప్ హీరోయిన్‌గా ఎదిగిన కాజల్‌కు ఓ వింత సమస్య పట్టి పీడిస్తోంది. పాపం అమ్మడు ఇంత ఎత్తుకు ఎదిగినా సవతి పోరు మాత్రం తప్పడం లేదు. ఇలా అనడానికి కారణం... కాజల్ తన కెరీర్లో సోలో హీరోయిన్‌గా చేసిన సినిమాల కంటే ఇతర హీరోయిన్లతో స్క్రీన్ పంచుకుని చేసినవే ఎక్కువ. అప్పట్లో వచ్చిన చందమామ సినిమా దగ్గర నుంచి, త్వరలో రాబోతున్న బిజినెస్ మ్యాన్ వరకు గమనిస్తే ఈ విషయం స్పష్టంగా అవగతం అవుతోంది. చందమామ సినిమాలో సింధు మీనన్‌తో కలిసి స్క్రీన్ పంచుకున్న కాజల్, ఓం శాంతి ఓం సినిమాలో బింధుమాధవి, అతిథిశర్మలతో, ఆర్య2లో శ్రద్ధాదాస్, బృందావనంలో సమంత, మిస్టర్ పర్‌ఫెక్ట్, వీర సినిమాల్లో తాప్సీతో కలిసి స్క్రీన్ పంచుకుంది. ఇప్పటి వరకు దాదాపు అందరు టాప్ హీరోలను కవర్ చేసిన ఈ భామ ఎట్టకేలకు మహేష్‌బాబుతో ది బిజినెస్ మ్యాన్ సినిమాలో అవకాశం దక్కించుకుంది. అయితే ఇక్కడ కూడా కాజల్‌కు సవతి పోరు తప్పడం లేదు. మహేష్ ఇందులో హన్సికను సెకండ్ హీరోయిన్‌గా బుక్ చేసుకున్నాడు. వేరే వారు ఉంటేనేం? లీడ్ రోల్ చేస్తుంది కాజలే కదా... ఈవిడకొచ్చిన బాధేంటో? అనుకుంటే పొరపాటే. ఈ వాదనతో కాజల్ అస్సలు ఏకీభవించడం లేదు. ఇంకో హీరోయిన్ ఉండటం వల్ల తనకు దక్కాల్సిన మొత్తం క్రెడిట్‌లో ఎంతో కొంత వేరే హీరోయిన్‌కి దక్కడాన్ని కాజల్ అస్సలు జీర్ణించుకోలేకపోతోంది. మగధీర సినిమానే తీసుకుంటే... ఆ సినిమాకు సంబంధించిన క్రెడిట్ అంతా కాజల్‌కే దక్కింది. బోలెడు పేరొచ్చింది. ఆ తర్వాత ఆమె దశ తిరగి పోయింది. ఇతర సినిమాల్లో వేరే వారితో కలిసి నటించడం వల్ల పెద్దగా వర్కౌట్ కాలేదు. అందుకే సవతి పోరును కాజల్ అస్సలు తట్టుకోలేకపోతోందట.



# మహేష్ బిజినేస్‌లో హన్సిక



**మహేష్‌బాబు** హీరోగా పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో బిజినెస్ మాన్ అనే టైటిల్‌తో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మహేష్ సరసన కాజల్ అగర్వాల్ కథానాయకగా నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే కందిరీగ సినిమాతో మళ్ళీ ట్రైమ్‌లోకి వచ్చిన బొద్దుగుమ్మ హన్సిక ఓ ఐటమ్ సాంగ్ చెయ్యబోతోందట. పూరీ రిక్వెస్ట్ చెయ్యడంతో హన్సిక ఏమాత్రం ఆలోచించకుండా ఈ ఐటెమ్ సాంగ్ చెయ్యడానికి ఒప్పుకున్నట్టు సమాచారం. బిల్లా తరువాత హన్సిక మరోసారి ఐటమ్ సాంగ్‌తో కిక్కివ్వనుందన్నమాట

# నాగార్జున ఢమరుకంకు మూలం ఏమిటి?




**నాగార్జున,** అనుష్క కాంబినేషన్‌లో రూపొందుతున్న ఢమరకం చిత్రానికి ఇంగ్లీష్‌లో వచ్చిన ఇమ్మోరటల్స్ ఆఫ్ మలోహా అనే పుస్తకం నుంచి ప్రేరణ పొంది కథ తయారుచేసుకున్నట్లు చెప్తున్నారు. అమీష్ త్రిపాఠి రాసిన ఈ పుస్తకం ఓ ట్రయాలజిగా సాగుతుంది. ఆ పుస్తకంలో ఒకప్పుడు దేముళ్ళందరూ మనుష్యులే అని, వాళ్ళు చేసిన మంచి పనుల-వల్ల దేముళ్ళు అయ్యారని సాగుతుంది. దీంట్లోంచి మెయిన్ పాయింట్ తీసుకుని ఈ కథ తయారు చేసినట్లు తెలుగు సినీ పరిశ్రమలో ప్రచారం జరుగుతోంది. నాగార్జున, శ్రీనివాసరెడ్డి కాంబినేషన్‌లో షూటింగ్ జరుగుతున్న ఢమురుకం చిత్రంలో నాగార్జున ఆటో డ్రైవర్‌గా కనిపించనున్నాడు. అలాగే ప్రకాష్‌రాజ్ శివుడుగా కనిపించనున్నాడు. అనుష్క దైవ శక్తులున్న పార్వతి అంశతో పుట్టిన అమ్మాయిగా మైతిలాజికల్ పాత్రలో కనిపిస్తుందట. రక్త చరిత్రలో చేసిన అభిమన్యు సింగ్ ఇందులో విలన్‌గా కనిపించనున్నాడు. దైవ శక్తికి, దుష్ట శక్తికీ జరిగే పోరాటమే ఈ చిత్రం కథ అని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2012కి విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు నిర్మాతలు. ఈ చిత్రం స్టోరీ పాయింట్ గురించి దర్శకుడు శ్రీనివాసరెడ్డి చెబుతూ... గతంలో నేను రూపొందిన యమగోల మళ్ళీ మొదలైంది చిత్రంలో యముడు భూమి మీదకు వస్తాడు. ఇక్కడ శివుడు భూమి మీదకు క్రిందకి దిగి వస్తాడు. అప్పుడు నాగార్జునకి, హీరోయిన్ కీ, శివుడుకీ మధ్య జరిగే కథనం ఆసక్తిగా ఉంటుందంటున్నాడు. ఇందులో నాగార్జున పక్కా మాస్ క్యారెక్టర్ చేస్తున్నాడని తెలుస్తోంది. ఇవివి హలో బ్రదర్ తరహాలో కామిడీ టచ్‌తో సాగుతుందంటున్నారు. మొత్తానికి శ్రీనివాసరెడ్డి హాలీవుడ్ సినిమాని మళ్ళీ మక్కీకీ మక్కీ దించేస్తున్నాడన్నమాట. గతంలో వచ్చిన యమగోల మళ్ళీ మొదలైంది అంతంతమాత్రంగానే ఆకట్టుకుంది. అసలే ఈమధ్య కాలంలో వచ్చిన ఫాంటసీ సినిమాలన్నీ తుస్‌మన్న సంగతి తెలిసిందే. మరి ఈ ఢమరుకం ప్రేక్షకుల్ని ఏ మేరకు ఆకట్టుకుంటుందో..

# హిందీలో పవన్‌స్టార్ సినిమా

**పవర్‌స్టార్** పవన్‌కళ్యాణ్ సినిమా ఒకటి హిందీలో రూపొందనుంది. అయితే ఇది పవన్‌కళ్యాణ్ నటించిన సినిమాకాదు, నటించాలని భావించిన సినిమా. ప్రకటనకు మాత్రమే పరిమితం కాకుండా...ఎంతో అట్టహాసంగా లాంఛనంగా ప్రారంభోత్సవం సైతం జరుపుకుని కూడా అసలైన ప్రారంభానికి నోచుకోని సినిమా 'సత్యాగ్రహి'. పవన్‌కళ్యాణ్ దర్శకత్వంలో, పవన్‌కళ్యాణ్ టైటిల్ పాత్రలో ఎ.ఎం. రత్నం నిర్మాతగా మొదలైన ఈ సినిమా గురించి ఆ తర్వాత పట్టించుకున్నవాళ్లు లేరు. అయితే ఇదే పేరుతో హిందీలో ఓ చిత్రాన్ని రూపొందించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నాడు ప్రకాష్ ఝా అనే దర్శకుడు. అమితాబ్ బచ్చన్ ముఖ్యపాత్ర పోషించే ఈ చిత్రంలో అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే చేస్తున్న పోరాటానికి పెద్ద పీట వేయనున్నట్లు తెలుస్తోంది. పవన్‌కళ్యాణ్ ఈ మధ్య అన్నీ హిందీ రీమేక్ సినిమాలు మాత్రమే చేస్తున్నాడు కాబట్టి... 'సత్యాగ్రహి' హిందీలో హిట్టయితే అప్పుడు దాన్ని కూడా తెలుగులో రీమేక్ చేయిస్తూ నటిస్తాడేమో వేచి చూడాలి.





# చిరంజీవికి మొగుడు బాలకృష్ణేనా..?

**ఇద్దరూ** ఒకప్పుడు టాలీవుడ్‌కు మకుటంలేని మహారాజులే. తెలుగు చిత్రసీమను ఒంటిచేతులతో శాసించినవారే. బాలకృష్ణ, చిరంజీవి చిత్రాలు తప్పనిసరిగా సంక్రాంతి బరిలో లేదా దసరాబరిలోనో ఏదో ఒక సందర్భంలో విడుదల కావాల్సిందే. అభిమానుల కోలాహలం మధ్య పోటాపోటీగా విడుదలయ్యేవి. ఒకసారి ఒకళ్ల చిత్రం హిట్ అయిందంటే మరోసారి వేరొకరి సినిమా హిట్ అవుతూ వచ్చేది. ఇద్దరూ మాస్ లీడర్లే. కాగా చిరంజీవి సొంతం గా ప్రజారాజ్యం పార్టీ స్థాపించి ఆ తర్వాత దానిని కాంగ్రెస్‌లో విలీనం చేసిన సంగతి విదితమే. మరో రెండళ్లలో జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ తరుపున పోటీచేయను న్నారు. కానీ సీఎం పదవి నా ఆకాంక్ష కాదు, ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వస్తాను అని అన్నారు. అయితే బాకృష్ణ తాను వచ్చే ఎన్నికలలో పోటీచేస్తానని ప్రకటించిన నేపథ్యంలో చిరంజీవికి సరైన ప్రత్యర్థి బాలకృష్ణే అని అంతా భావిస్తున్నారు. సినిమాలలో తప్పని పోటీని రాజకీయరంగంలోనూ ఎదుర్కోక తప్ప దని ఈ ఇద్దరు హీరోలు భావించడం కొస మెరుపు.

# తారకరత్న దెబ్బకు కుదేలైపోయిన చిన్నికృష్ణ



**రీసెంట్‌గా** బద్రీనాథ్ చిత్రానికి కథ అందించిన స్టార్ రైటర్ చిన్ని కృష్ణ. ఆయన డ్రీమ్ ప్రాజెక్టు 'నందీశ్వరుడు'. ఈ టైటిల్‌తో సినిమా చెయ్యాలని ఆయన చాలా కాలంగా కలలు కంటున్నాడు. అయితే అనుకోని విధంగా తారకరత్న సీన్‌లోకి వచ్చి ఆ టైటిల్‌ని ఎత్తుకుపోయాడు. కన్నడంలో సూపర్ హిట్టయిన 'డెడ్లీ సోమా' అనే సినిమా ఆధారంతో ఆగస్ట్ 25న ఈ సినిమా షూటింగ్ లాంఛనంగా మొదలైంది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ... 'నందీశ్వరుడు' టైటిల్ ఇచ్చిన పెద్దలకు థాంక్స్. 'డెడ్లీ సోమా' అనే కన్నడ ఈ సినిమాలో లైన్‌ను మాత్రం తీసుకున్నాం. తారకరత్న పాత్రతో పాటు షీనా పాత్ర కూడా హైలైట్‌గా ఉంటుంది అని చెప్పాడు. ఇంతకీ చిన్ని కృష్ణకు ట్విస్ట్ ఇచ్చేలా టైటిల్ ఇచ్చిన పెద్దలు ఎవరూ అంటే... 'నరసింహనాయుడు' నిర్మాత మేడికొండ మురళీకృష్ణ 'నందీశ్వరుడు' టైటిల్‌ని మేడికొండ చేత రిజిస్టర్ చేయించింది చిన్ని కృష్ణే. అయితే ఆ టైటిల్‌ని ఈ మధ్యన రెన్యువల్ చేయించలేదు. దాంతో ప్రస్తుత 'నందీశ్వరుడు' నిర్మాతలు ఆ టైటిల్‌ని చేజిక్కించుకున్నారు. ఈ ఎఫెక్టుతో చిన్ని కృష్ణకి తీవ్ర నిరాశ ఎదురైంది. 'నందీశ్వరుడు' మొదలైందని తెలియగానే సన్నిహితుల వద్ద మేడికొండ నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందని వాపోయాడనీ తెలిసింది. అయితే తారకరత్నే ఈ టైటిల్ కావాలని పట్టుపట్టి మరీ తెచ్చుకున్నాడని కథనం.



# ఆమె మైకంలో మునిగి తేలుతున్న కుర్ర హీరోలు...



'బావ', 'ఏం పిల్లో ఏం పిల్లడో' ఫేం కన్నడ బ్యూటీ ప్రణీత, ప్రస్తుతం కార్తీ సరసన ఓ సినిమాలో నటిస్తున్న విషయం విదితమే. 'శకుని' పేరుతో తెరకెక్కుతోన్న ఈ సినిమాతో గ్యారంటీగా హిట్ కొడ్తాననే ధీమాతో వుంది ప్రణీత. సినిమా సంగతులిలా వుంటే, తనతో పనిచేసిన ఏ హీరోనీ అంత తేలిగ్గా ప్రణీత విడిచి పెట్టదట. తెలుగులో తొలి సినిమా హీరో తనీష్‌తో ఇప్పటికీ సన్నిహిత సంబంధాలు ప్రణీత మెయిన్ టెయిన్ చేస్తోందన్నది కోలీవుడ్ గాసిప్స్ సారాంశం. తనీష్ ఒక్కడితోనే కాదు... 'బావ' సినిమా టైమ్‌లో ఏర్పడ్డ పరియంతో సిద్దార్ధనీఇంకా తన వెంటే తిప్పుకుంటోంది ప్రణీత. ప్రస్తుతం కార్తీ కూడా ప్రణీత జపం మొదలు పెట్టాడు. ప్రణీత లాంటి సూపర్ కో-స్టార్ తనకిప్పటిదాకా తగల్లేదంటూ ప్రణీతని ఆకాశానికెత్తేస్తున్నాడు కార్తీ. "అదంతా కార్తీ అభిమానం... నేనెవరితో వర్క్ చేసినా అంతే.ఇట్టే నా మీద అభిమానం పెంచేసుకుంటారు..' అంటూ అతి తెలివితేటలు ప్రదర్శిస్తోంది ప్రణీత. ఇంత మంది హీరోలను మేనేజ్ చేస్తున్న ప్రణీత వాలకం ఎవరికీ అర్థం కాదనుకుంటా...!



# మళ్లీ మెగాఫ్యామిలీకి దగ్గరౌతున్న ఫ్లాప్ డైరెక్టర్

**సినిమా** పరిశ్రమ ఎప్పుడూ సక్సెస్ వెంటే పరిగెడుతుంది. అది లేకపోతే ఎంతటివారినైనా వదిలేస్తుంది. అందకే, వచ్చిన అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకున్న వాడే ఇక్కడ రాణిస్తాడు. అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్న వాణ్ణి ఇక్కడెవరూ క్షమించరు. పాపం... దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పరిస్థితి ఇప్పుడిలాగే ఉంది. 'బొమ్మరిల్లు' తర్వాత అల్లు అర్జున్‌తో భాస్కర్ చేసిన రెండో సినిమా 'పరుగు' బాక్సాఫీసు వద్ద ఓ మోస్తర్ హిట్ అనిపించుకొన్న విషయం విదితమే... బొమ్మరిల్లు, పరుగు వంటి హిట్ చిత్రాలను అందించిన భాస్కర్ తన మూడవ సినిమా ఆరెంజ్ ఫ్లాప్‌కి డీలా పడిపోయాడు. ఆరెంజ్ సినిమా ఫ్లాప్‌తో మెగా ఫ్యామిలీ నుండి దూరంగా ఉంటున్నాడు. కొన్ని రోజులుగా అల్లు అర్జున్‌తో క్లోజ్‌గాఉంటూ పరుగు సినిమా కాంబినేషన్‌ని రిపీట్ చెయ్యాలని ఆరాటపడుతున్నాడు. ఆ సినిమా డెఫినెట్‌గా ఉంటుందని పరుగు సినిమా సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాదే దీనికి కూడా సంగీతాన్ని అందిస్తాడని సమాచారం. సో ఈ సారైనా భాస్కర్‌కి లక్ కలిసొస్తుందో లేదో మరి.



# రవితేజను తన 'పవర్'తో బలిచేస్తాడా?

**హీరో రవితేజ** దర్శకుడు మెహర్ రమేష్ కాంబినేషన్లో పవర్ సినిమా రూపొందబోతోందనే విషయం తెలిసిందే. వీళ్ల ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందనగానే.... ఫిల్మ్‌నగర్ అంతటా ఓ విధమైన చర్చ మొదలైంది. ఇంతకు ముందు జూనియర్ ఎన్టీఆర్‌తో శక్తి లాంటి ఫ్లాపు సినిమా తీసిన మెహర్ రమేష్ ఎన్టీఆర్ సినీ జీవితంలో మాయని మచ్చను ఏర్పరిచాడు... ఆ విషాద ఘటనను ప్రేక్షకులు, టాలీవుడ్ జనాలు మర్చి పోకముందే అదే సినిమా టైటిల్‌ని ఇంగ్లీష్‌లో తిరగేసి పవర్ అంటూ రవితేజపై ప్రయోగం మొదలు పెట్టాడంటూ చర్చించుకుంటున్నారు. పవర్ సినిమా హిట్టా, ఫట్టా అని సంగతి పక్కన పెట్టి... మెహర్ రమేష్ ఫ్లాపు పవర్‌కి రవితేజ బలి కాకుండా ఉంటే చాలని అంతా కోరుకుంటున్నారు. గతంలో రమేష్‌ను నమ్మి శక్తి సినిమా కోసం శక్తిని మించి ఖర్చుపెట్టిన అశ్వినీదత్ ప్రస్తుతం అడ్రస్ లేకుండా పోయాడు. మరి ఈ సారి రమేష్ చూపించే పవర్‌కు ఈ సినిమాకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిన మళ్ల విజయ ప్రసాద్ అనే నిర్మాత మళ్లీ ఇండస్ట్రీలో కనిపిస్తాడో? లేదో? అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జూ.ఎన్టీఆర్‌కి రవితేజను చూస్తే నవ్వువస్తోంది. దానికి కారణం తనకు శక్తి అనే టైటిల్‌తో పెద్ద ఫ్లాఫ్ ఇచ్చిన మెహర్ రమేష్ ఆ శక్తి టైటిల్‌నే కాస్త ఇంగ్లీష్‌లో పవర్ అని ట్రాన్స్‌లేట్ చేసి రవితేజను పడేయటమేనంటున్నారు. కథ కూడా అలాంటిదే తెచ్చి కాస్త మార్చి చెప్పి ఉంటాడని కామెంట్స్ చేస్తున్నాడని ఫిల్మ్ సర్కిల్స్‌లో వినపడుతోంది. అయితే రవితేజ ఈ ప్రాజెక్టు ఓకే చేయటానికి కారణం కేవలం డబ్బు మాత్రమేనంటున్నారు. రవితేజ తన రెమ్యునేషన్‌ని కాస్త పెంచి ఇస్తే కథ, మిగతా విషయాలు పట్టించుకోడని చాలా కాలంగా టాక్ వినపడుతోంది. అది ఈ ప్రాజెక్టు ఓకే చేయడంతో నిజం అయ్యిందని అంటున్నారు.



# రామ్‌చరణ్‌కి ఉపాసన 'ఆ' కండిషన్ పెట్టిందా...?

**రామ్‌చరణ్** కాబోయే భార్య ఉపాసన అతనికి ఒకే ఒక కండిషన్ పెట్టిందని చెప్పుకుంటున్నారు. అది మరేదోకాదు అతను పాలిటిక్స్‌లోకి రాకూడదని. రామ్‌చరణ్ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సినీ రంగంలోకి వచ్చినట్లే భవిష్యత్తులోనూ రాజకీయరంగంలోకి వస్తాడని ఆమె భావించే ఈ కండిషన్ పెట్టిందని చెప్పుకుంటున్నారు. అయితే రామ్‌చరణ్ బిజెనెస్‌లోకి రావాలని ఆమె ఆశపడుతోందట దానికి రామ్‌చరణ్ కూడా ఓటేశాడని, ఈ విషయం ఆమె సన్నిహితుల వద్ద ప్రస్తావించిందని టాక్ వినపడుతోంది.



# టిప్పుసుల్తాన్‌గా కమల్‌హాసన్...!

**చారిత్రక కథలు**, పాత్రలపై కమల్ హాసన్‌కి ప్రత్యేక ఆసక్తి. త్వరలో ఆయన ఓ చారిత్రకచిత్రంలో నటించే అవకాశాలున్నాయని చెన్నై సమాచారం. టిప్పు సుల్తాన్ జీవితం ఆధారంగా ఓ చిత్రం తెరకెక్కబోతోంది. టిప్పుకీ, ఉత్తర మలబారు రాణికీ మధ్య జరిగిన సంఘటనలతో ముడిపడిన కథ అని తెలిసింది. మలయాళ చిత్రసీమకు చెందిన గోకులమ్ గోపాలన్ నిర్మిస్తారు. మాధవన్ కుట్టి దర్శకుడు. వచ్చే యేడాది ఇది సెట్స్‌పైకి వెళ్తుందట.



# డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తున్న చిరంజీవి...

**కాంగ్రెస్ పార్టీ** నుంచి వెళ్లిపోయి వైయస్ జగన్ ముప్పుతిప్పలు పడుతూ మూడు చెరువుల నీళ్లు తాగుతుంటే చిరంజీవి మాత్రం ఏమి హాయిలే హళా అనుకుంటూ తన 150వ చిత్రం కోసం అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నట్లున్నారు. తమ కుమారుడు రామ్‌చరణ్ తేజ నిర్మిస్తున్న 150 చిత్రంలో నటించి తీరాలని చిరంజీవి శపథం చేశాడట. కండలు పెంచడం, జిమ్ చేయడం వంటివి ఈ లేటు వయసులో సరిపడదని చిరంజీవి భావించి డ్యాన్స్ ప్రాక్టీస్‌కు మాత్రమే పరిమితమయ్యారట. ప్రతి సాయంత్రమూ గంట పాటు చిరంజీవి డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తున్నాడని, చిరంజీవి స్టెప్పులు చూసి తనయుడు చెర్రీ మురిసిపోతున్నాడని సినీ వర్గాలంటున్నాయి. ఫైట్లకే కాదు, చిరంజీవి డ్యాన్స్‌లకు కూడా కుర్రకారు హోరెత్తిపోయిన విషయం ఇంకా మరుగున పడిపోలేదు. అందువల్ల చిరంజీవి 150వ చిత్రంలో నటించడానికి ఇదే సరైన సమయమని అంటున్నారు. సినీజనాలు

# సినిమాల శ్రీనుగాడు...



**ప్రస్తుతం** రవితేజ హీరోగా నటించే కొత్త సినిమా షూటింగ్ రీసెంట్‌గా హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణ నిర్మించే ఈ చిత్రానికి 'శౌర్యం' శివ దర్శకత్వం వహిస్తున్నాడు. హీరో రవితేజకు శ్రీను పాత్రలతో పాటు సినిమా టైటిల్స్‌లో కూడా సెటిలయ్యాడు. దుబాయ్ శీను, డాన్ శీను... త్వరలో మనముందుకు కామెడీగా సినిమాల శీనుగా కూడా వచ్చినా ఆశ్చర్యపడనక్కర్లేదు. కొన్ని సినిమాల్లో శ్రీను పేరు రవితేజకు బాగా కలిసొచ్చింది. బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్‌కు ప్రేమ్ పేరు ఎలా కలిసొచ్చిందో ఇప్పుడు రవితేజకు శీను కూడా అంతే. ఈ మధ్య కందిరీగలో రామ్‌కు కూడా శీను పేరు పెట్టిన దర్శకుడు పేరులో కూడా శ్రీను వుండటం విశేషం. గతంలో వెంకటేష్ శ్రీనుగా వచ్చి అలరించాడు. అలాగే చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున పోషించిన పాత్రలకు శ్రీను పేర్లు చాలా సార్లు వాడుకున్నారు. ఇలా టాలీవుడ్ హీరోలకు శ్రీను పేరు కలిసొస్తుంది. ఇంకా ఈ పేరు ఎవరెవరికి కలిసొస్తుందో... చూద్దాం.

# కుర్రోడు సిక్స్‌ప్యాక్ చూపిస్తాడట



**'దడ'** సినిమాతో షేక్ అయిపోయిన నాగచైతన్య, ప్రస్తుతం 'బెజవాడ', 'ఆటోనగర్ సూర్య' సినిమాలపై దృష్టిపెట్టాడు. 'బెజవాడ' సినిమా రిలీజ్‌కి దగ్గరవుతుండగా, 'ఆటోనగర్ సూర్య' కోసం వెరైటీ లుక్ ట్రై చేస్తున్నాడట నాగచైతన్య. లుక్‌తోపాటు బాడీ స్ట్రక్చర్ కూడా కొత్తగా వుండేలా జాగ్రత్తలు తీసుకుంటోన్న నాగచైతన్య, ఫిట్‌నెస్ ట్రెయినర్ సమక్షంలో, సిక్స్ ప్యాక్ కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. 'ఏమాయచేశావె', '100%లవ్' సినిమాలతో రొమాంటిక్ హీరో ఇమేజ్ ఫిక్సయి పోయినా... ఎందుకో చైతన్యకి మాస్ హీరోగా పిలిపించుకోవడమ్మీదే ఎక్కువ దృష్టి పెడ్తున్నాడు. అందులో భాగంగానే, 'ఆటోనగర్ సూర్య'లో సిక్స్ ప్యాక్‌తో రగ్‌డ్ లుక్‌తో కన్పించాలని డిసైడ్ అయిన నాగచైతన్య, ఆ వైపుగా తెగ కష్టపడిపోతున్నాడట. మరి ఈ కష్టం నాగచైతన్యకి ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో వేచి చూడాల్సిందే.

# ప్రభాస్‌పై కన్నేసిన ఒక్క మగాడు



**దర్శకుడు** వైవీఎస్ చౌదరి, 'ఒక్కమగాడు' సినిమా ఫ్లాప్‌తో కెరీర్‌లో అత్యంత బ్యాడ్ పొజిషన్‌ని ఎదుర్కొంటున్నాడిప్పుడు. ఆ మధ్య 'సలీం' సినిమా చేసినా అదీ బాక్సాఫీస్ వద్ద మట్టికొట్టుకుపోయింది. ప్రస్తుతం 'రేయ్' అంటూ మెగా ఫ్యామిలీ నుంచి వచ్చిన ఓ హీరో (చిరంజీవి మేనల్లుడు)తో ఓ సినిమా చేస్తున్న వైవీఎస్ చౌదరి, తాజాగా ప్రభాస్‌తో సినిమా చేసేందుకు సమాయత్తమవుతున్నాడట. ఈ మేరకు ప్రభాస్‌కి, వైవీఎస్ చౌదరి కథ చెప్పాడనీ, ప్రభాస్ నుంచి కూడా సానుకూల స్పందన వచ్చిందనీ, టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు విన్పిస్తున్నాయి. అయితే, ప్రభాస్ - రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కాల్సిన సినిమానే అటకెక్కి పోయే పరిస్థితిల్లో వున్న దరిమిలా, వైవీఎస్ - ప్రభాస్ కాంబినేషన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందన్నది ప్రస్తుతానికి సస్పెన్సే. అయినా కెరీర్‌లో దారుణమైన స్లంప్‌లో వున్న వైవీఎస్ చౌదరికి ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన మాట వాస్తవమేనంటారా..?

# ప్రిన్స్ బ్రదర్ సెంటిమెంట్
## దూకుడు నిర్మాతలకు చిక్కులు

**మహేష్‌బాబు** హీరోగా వెండి తెరపై వెలుగుతుంటే... అతని సోదరి మంజుల, సోదరుడు మహేష్‌బాబు నిర్మాతలుగా సినీ రంగంలో తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్న సంగతి తెలిసిందే. వీళ్ల బ్యాడ్‌లక్ ఏమిటోగానీ... మహేష్‌బాబు వేరే బ్యానర్లలలో చేసి హిట్లమీద హిట్లు కొడుతుంటే... మంజుల నిర్మాణంలో నటించి నాని, రమేష్‌బాబు నిర్మాణంలో వచ్చిన అర్జున్, అతిథి సినిమాలు పరమ ఫ్లాపులుగా మిగిలాయి. దీంతో తమ వాళ్ల నష్టాలను పూడ్చే పనిని నెత్తినేసుకున్నాడు మన హీరో. ఆ మధ్య పూరి జగన్నాథ్ నిర్మాణ దర్శకత్వంలో వచ్చిన పోకిరి సినిమాలో మంజులతో కొంత పెట్టుబడి పెట్టించి పాట్నర్ షిప్ ఇప్పించాడు. అందుకు పూరి కూడా సానుకూలంగా స్పందిం చాడు. సినిమా పెద్ద హిట్టు అవడంతో మంజులకు



పోకిరి వాటాల ద్వారా లాభాలు దక్కాయి. ఇప్పుడు అదే తరహాలో దూకుడు సినిమాకుగాను తన సోదరుడు రమేష్‌బాబుకు వాటి ఇప్పించే పనిలో పడ్డాడట మహేష్. అయితే 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై సినిమాలు తీస్తూ ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో మార్కును చాటుకొనే ప్రయత్నం చేస్తున్న దూకుడు నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట, సునీల్ సుంకరలు తమ సినిమాలో రమేష్ బాబు ఇన్‌వాల్వ్ కావడంపై అసంతృప్తిగా ఉన్నారట.

# గాసిప్‌లే ఆమె కొంప ముంచాయి

**ఒక్క** గాసిప్ ఆమె జీవితాన్నే మార్చేసింది... ఆమె ఎవరో కాదు.. 'హాయ్' అంటూ తెలుగు ప్రేక్షకుల్ని పలకరించిన 'క్యూట్' పోరీ నిఖిత. తెలుగులో హిట్లు లేక తమిళ, కన్నడ సినిమాలపై దృష్టిపెట్టిన నిఖిత ఇప్పుడిప్పుడే కెరీర్‌లో నిలదొక్కుకుంటోంది. ఈ టైమ్‌లో ఓ కన్నడ హీరోతో ఎఫైర్ నడుపుతోందంటూ గాసిప్స్ రావడంతో ఆమె వివాదాల్లోకెక్కిన సంగతి తెల్సిందే. కన్నడ నటుడు దర్శన్ నిఖిత ఎఫైర్ నడుపుతోందనే పుకార్లు రావడం, అదే సమయంలో దర్శన్ తన భార్యను హింసించడం వెరసి, ఈ గాసిప్‌కి బలం చేకూరింది. దాంతో వున్నపళంగా



కన్నడ సినీ పరిశ్రమ నిఖితపై మూడేళ్ళపాటు బ్యాన్ విధించింది. తాను ఏ తప్పూ చేయలేదని నిఖిత నెత్తీ నోరూ బాదుకుంటున్నా కన్నడ సినీ పరిశ్రమ ఆమె పై కనికరం చూపడం లేదు సరికదా... బ్యాన్ విధించడం ద్వారా, నిఖిత తప్పు చేసిందనే 'స్టాంప్' వేసేసింది. దాంతో, నిఖిత పరిస్థితి ఇప్పుడు అత్యంత దయనీయంగా తయారయ్యింది... గాసిప్స్ పబ్లిసిటీకి పనికొస్తాయిగానీ... ఇలా కెరీర్‌ని నాశనం చేసేస్తాయని తాను అనుకోలేదనీ, తాను చేయని తప్పుకు తనను బలిచేశారనీ వాపోతోంది. కన్నడ సినీ పరిశ్రమ బ్యాన్‌తో ఆమెకు తమిళనాట కూడా చుక్కెదురవుతోంది. టాలీవుడ్ సంగతి సరే సరి. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో పాలుపోని నిఖిత, కన్నడ సినీ పరిశ్రమపై కోర్టు కెక్కాలని చూస్తోందట. బ్యాన్ చేసినందుకు కాదు... చేయని తప్పుకు శిక్ష విధించినందుకు. దాంతో దిగొచ్చిన కన్నడ సినీపరిశ్రమ ముచ్చటగా 3 కోట్లు ఈ అమ్మడికి సమర్పించుకున్నారట!

# 'సెవెన్త్ సెన్స్' మీద కన్నేసిన అమీర్‌ఖాన్



**సూర్య,** మురుగదాస్ కాంబినేషన్‌లో వచ్చిన 'గజిని' తెలుగు, తమిళ్‌లో ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిన విషయమే. హిందీలో అమీర్‌ఖాన్ చేసిన 'గజిని' కలెక్షన్స్‌లో రికార్డ్స్ క్రియేట్ చేసింది. ఇప్పుడు మళ్ళీ సూర్య, మురుగదాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'సెవెన్త్ సెన్స్' మీద అమీర్‌ఖాన్ కన్ను పడింది. ఈ సినిమా రిలీజ్ అవకముందే రీమేక్ రైట్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. మురుగదాస్ మీద తనకు కాన్ఫిడెన్స్ వుందని, సెవెన్త్ సెన్స్ హిందీలో తానే చెయ్యాలనుకుంటున్నట్టు చెప్తున్నాడు అమీర్. ఎంతముందు చూపో..!

# సిద్ధార్థకు దొరికేవాళ్లంతా కొత్త బకరాలే



**సిద్ధార్థ** ఇటీవలే 13వ సినిమాకు కమిట్ అయ్యాడు. ఆ సినిమా ద్వారా కూడా ఓ కొత్త దర్శకుడు పరిచయమవుతున్నాడు. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ... ఇప్పటికీ తాను 9 మంది కొత్త దర్శకుల్ని పరిచయం చేసానని సగర్వంగా ప్రకటించుకున్నాడు. తన 13వ సినిమా ద్వారా 10వ కొత్త దర్శకుడు పరిచయమవుతున్నాడని... కొత్త దర్శ కులతో పనిచేసేటప్పుడు తనకు ఎంతో కిక్ వస్తుందని సిద్ధార్థ చెప్పుకొచ్చాడు. సిద్ధార్థ సినిమాల ద్వారా దర్శకులుగా పరిచయమైనవారిలో ఇద్దరు దర్శకులు మినహా, మిగతా వారంతా త్రిశంకు స్వర్గంలో ఉండిపోయి నరకం అనుభవిస్తున్నారు. అటు పైకి ఎక్కలేక, ఇటు కిందికి దిగలేక... నరకయాతనపడుతున్నారు. 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' ద్వారా దర్శకుడిగా పరిచయమైన ప్రభుదేవా, 'బొమ్మరిల్లు' ద్వారా డైరెక్టరైన భాస్కర్ తప్ప మిగతా వాళ్ళంతా మట్టికొట్టుకుపోయారు. తనలో కమల్‌హాసన్ అంతటి నటుడు మాత్రమే కాకుండా, మణిరత్నం, శంకర్ వంటి దర్శకులు ఎందుకూ పనికిరారు అనేంత గ్రేట్ డైరెక్టర్... ఏ.ఆర్.రెహమాన్‌ను తలదన్నే సంగీత దర్శకుడు, ఇప్పుడున్న మేల్ సింగర్స్ అందరూ సిగ్గుతో తలదించుకునేంతత మహా గాయకుడు ఉన్నాడని ఫీలైపోతుండే సిద్ధార్థ – సినిమాకు సంబంధించిన ప్రతిదానిలోనూ కాళ్లూ, వేళ్లూ, తల, ముక్కు నాలుక వంటి అన్నిట్నీ పెట్టి సినిమాను సర్వ నాశనం చేస్తుంటాడనే విషయం తెలిసిందే. అలా నాశనం చేసుకోవడానికి వీలవు తుందనే కొత్త దర్శకులతో పని చేయడానికి ఇష్టపడే సిద్ధార్థ, ఆ విషయాన్ని ఎంతో గర్వంగా చెబుతుంటాడు!



# విప్పి చూపిస్తానంటున్న చిన్నది



**ఇండియా** టీమ్ వరల్డ్ కప్ గెలిస్తే నగ్నంగా కనిపిస్తానంటూ ప్రకటించిన మోడల్ పూనమ్ పాండే అదే సెన్సేషనల్ స్టేట్‌మెంట్ ఆధారంగా మంచి పాపులారిటీ దక్కించుకుంది. ఇన్‌స్టంట్ ఫేమ్ ఎలా సంపాదించాలనేది బాగా తెలిసిన పూనమ్ ఇప్పుడు తన లెవల్‌కో పెద్ద సెలబ్రిటీ అయింది. ప్రామిస్ నిలబెట్టుకోకుండానే ఎంతో సంపాదిస్తున్న పూనమ్‌కి నిజంగా మాట నిలబెట్టు కుంటే ఎంత గిడుతుందో బాగా తెలుసు. అందుకే మర్చిపోయిన దానిని మళ్లీ గుర్తుచేస్తూ తన తాజా ఫొటోషూట్‌ని టీమిండియాకి లింక్ చేసింది. దాదాపుగా నగ్నంగా ఫోజులిస్తూ ఆమె చేసిన ఫొటోషూట్‌లోని స్టిల్స్‌ని పబ్లిష్ చేసి ఇవి ఇంగ్లాండ్‌లో ఓడిపోతున్న ఇండియా ఆటగాళ్లకి స్ఫూర్తి రగిలించడానికేనని చెప్పింది. ఆమె టైమింగ్ ఏమో కానీ మొట్టమొదటిసారిగా ఇండియా ఈ టూర్‌లో గౌరవప్రదమైన ఆటతీరుని తొలి వన్డేలో ప్రదర్శించింది. దాంతో తన ఫొటోలే వారిలో స్ఫూర్తిని రగిలించాయంటూ... ఇకపై ఇండియా బాగా ఆడిన ప్రతిసారీ కొత్త స్టిల్‌తో కనిపిస్తానని పూనమ్ మాటిచ్చేసింది. ఏదో ఒకనాడు పూర్తి నగ్నంగా కనిపించి మాట నిలబెట్టుకుంటానని చెబుతోంది. అంటే ఎప్పటికైనా మనం ఈ అమ్మడి 'నగ్న' అందాల్ని ఎంచక్కా కళ్లారా వీక్షించవచ్చున్న మాట!

MAA
MOVIE ARTISTES' ASSOCIATION



# హీరోయిన్స్‌పై 'మా' సీరియస్

**తెలుగు** చలనచిత్ర పరిశ్రమలో హీరోయిన్లు ఒక సినిమా చేయడానికి కోట్లలో, లక్షల్లో రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. కాని వారు 'మా' అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోకుండా సినిమాల్లో నటిస్తున్నారని 'మా' తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'మా'లో సభ్యత్వం తీసుకోవడానికి కేవలం లక్ష రూపాయలు కడితే సరిపోతుంది.. కాని లక్షల్లో, కోట్లలో రెమ్యునరేషన్ తీసుకుంటున్న కొంతమంది తారలు దానిని చెల్లించడంలేదట. వీరిలో తమన్నా, త్రిష, సమంత, జెనీలియా తదితరులు ఉన్నారని 'మా' తెలియజేసింది. ఈ హీరోయిన్స్ పై 'మా' సీరియస్‌గా ఉందని సమాచారం. 15 రోజుల్లో సభ్యత్వం తీసుకోవాలని లేకుంటే వీరిపై వేటు వేస్తామని ప్రకటించారు. మరి 'మా'లో సభ్యత్వం తీసుకోవడానికి మన హీరోయిన్లు ఇప్పటికైనా తొందర పడతారో లేదో...!



# తమన్నా ఇక తెలుగులోనేనంట...

**తమన్నా** కోలీవుడ్‌ని వదిలేసిందా...! అవుననే అంటున్నాయి కోలీవుడ్ సినీ వర్గాలు. ఎందుకంటే తమన్నా ఇప్పుడు తమిళ్‌లో ఏ సినిమాలు ఒప్పుకోవడం లేదంట. కారణం ఏమిటో తెలియదు కానీ తమన్నా కోలీవుడ్‌ని వదిలేసిందని తమిళ్ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. ఈ రూమర్స్‌ని నిజం చేస్తూ తమన్నా టాలీవుడ్‌లో పాతుకుపోయే ప్రయత్నాలు చేస్తుంది. వరుసగా తెలుగులో సినిమాలు ఒప్పుకుంటూ బిజీగా వుంది. యంగ్‌టైగర్ యన్టీఆర్‌తో 'ఊసరవెల్లి', రామచరణ్‌తో 'రచ్చ', రామ్‌తో 'ఎందుకంటే ప్రేమంట', రీసెంట్‌గా ప్రభాస్‌తో 'రెబల్' సినిమాలలో నటిస్తూ బిజీగా ఉంది. ఇప్పటికే తమన్నా సక్సెస్‌ఫుల్ హీరోయిన్‌గా తెలుగులో పేరు తెచ్చుకుంది. సో... ఇక ఈ భామ తన అందాలతో తెలుగు ప్రేక్షకులను మాత్రమే కనువిందు చేయనుందన్నమాట.



# బెంగాలీభామ శృంగార సేవలకు పడిపోయిన దర్శకుడు



**'కొత్త** బంగారులోకం' చిత్రం ద్వారా హీరోయిన్‌గా పరిచయమైన శ్వేతాబసుప్రసాద్ కెరీర్ అప్పుడే క్లయిమాక్స్‌కు చేరుకుంటే... అదే చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయమైన శ్రీకాంత్ అడ్డాల కెరీర్ స్టేజికి చేరుకోనుంది. ఇటీవలకాలంలో అంతగా వినిపించిన శ్రీకాంత్ అడ్డాల పేరు ఇకనుంచి మారుమ్రోగ నుంది. మహేష్‌బాబు–వెంకటేష్ కాంబినేషన్‌లో శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు' చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. దీనిని దృష్టిలో ఉంచుకోవడంతోపాటు, 'కొత్త బంగారులోకం' సమయంలో శ్రీకాంత్‌కు తను అందించిన శృంగార సేవల్ని ఆసరా చేసుకుని... 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు' చిత్రంలో సెకండ్ హీరోయిన్ క్యారెక్టర్ అయినా ఇవ్వమని శ్రీకాంత్ అడ్డాలను ఫోర్స్ చేస్తున్నదంట. శ్రీకాంత్ కూడా... తను హీరోయిన్‌గా పరిచయం చేసిన శ్వేతాబసు కెరీర్ ఇంత త్వరగా కొడిగట్టడం పట్ల కొంత సానుభూతి ఫీలవుతున్నా డని, పైగా 'కొత్త బంగారులోకం' టైమ్ నుంచి ఆమె తనకు ఇస్తున్న కంపెనీకి ప్రతిఫలం చూపా ల్సిన బాధ్యత తన మీద కూడా ఉందని భావిస్తున్నాడని చెప్పుకుంటున్నారు. అందువల్ల 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' చిత్రంలో శ్వేతాబసు... వెంకటేష్ సిస్టర్‌గా కానీ, లేదా మహేష్‌బాబుకు వదినగా కానీ నటించే అవకాశం ఉందని 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు' యూనిట్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది!



# సినీ ఎన్‌కౌంటర్

## హీరోయిన్స్ స్పెషల్

# గ్లామర్ షాపులు...

హీరో, పాటలు, ఫైటులు... వీటికిమించి సినిమాల్లో ఓ గొప్ప వాణిజ్య సూత్రం ఉంది. అదే హీరోయిన్...! గ్లామర్ లేని సినిమా, సిమ్‌లేని సెల్‌ఫోన్ ఒక్కటే అనే నిజం క్రీ.పూర్వమే మనకు తెలిసిపోయింది. కథానాయిక అంటే కూరలో కరివేపాకు కాదని, 'కారం' పోస్టు ఆమెదే అని మన దర్శకులు ఏనాడో గుర్తించారు. అందుకే సినీ విందులో రుచి కోసం అందాలు ఆరేసే విషయంలో పేచీపెట్టని కథానాయికని వెదుక్కొంటారు. రోమింగ్ ఛార్జీలకు భయపడకుండా ముంబై భామల్ని తీసుకొస్తారు. గ్లామర్ ఇంకొంచెం ఎక్కువ చూపించాలంటే డ్యూయల్ సిమ్ ఆఫర్‌ని ఎంచుకొంటారు. ఒక సినిమా... ఒక హీరో... ఇద్దరు నాయికలు.... ఇక ప్రేక్షకుల పంట పండినట్టే... నాయికలది కూడా సేమ్ టు సేమ్ సెల్‌ఫోన్ ఫిలాసఫీనే... సిగ్నల్ ఉన్నప్పుడే కాల్ చేసుకోవడం ఉత్తమం అనుకొంటారు. అలా... గ్లామర్ ఉన్నప్పుడే నాలుగు సినిమాలు వెనకేసుకొనే పద్ధతిలో దొరికిన ఆఫర్లు అందుకొంటున్నారు. సెల్‌ఫోన్ సూత్రం ప్రకారం ఇన్‌కమింగ్ ఫ్రీనే కదా అని కనిపించిన ప్రతీ వాల్‌పోస్టర్‌నీ ప్రేమించేసి ... థియేటర్‌లో అడుగు పెట్టాలని చూడకండి. బిల్లు గుభేలుమంటుంది.






సినీ
నగ్నంగా... రమాసేన
ఆమె మైకంలో
మునిగితేలుతున్న
కుర్ర హీరోలు
గ్యాసిప్పులే ఆమె
కొంపముంచాయి...
విప్పి చూపిస్తానంటున్న చిన్నది